పక్కా తెలుగు

PRGI REGD No.: TGTEL/26/A4986

# ప్రభాత కిరణమ్

సత్యానికి వారధి

5 DOTS NETWORK

మేడ్చల్ మల్కాజిగిరి | సంపుటి : 01 | సంచిక : 029 | గురువారం | 23-07-2026 | పేజీలు : 08 | వెల: రూ.4/- www.prabhathakiranam.com

Medchal Malkajigiri | Volume : 01 | Issue : 029 | Thursday | 23-07-2026 | Pages: 08 | Price : Rs.4/- Circulated to Telangana | Published from Medchal Malkajgiri



వివరాలు2లో..

# ప్రధాన్‌ను తొలగించాలి..

## • లేదంటే మోదీ రాజీనామా చేయాలి

- కేంద్రంపై సీఎం రేవంత్ రెడ్డి దూకుడు
- కొడంగల్ వేదికగా ఘాటు విమర్శలు

నీట్ ప్రశ్నపత్రం లీక్ వివాదం, రాహుల్ గాంధీ నిర్బంధం అంశాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మాట్లాడిన ఆయన, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను వెంటనే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రధాన్‌ను తొలగించకపోతే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బాధ్యత వహించి రాజీనామా చేయాల్సి ఉంటుందన్నారు.

## కొడంగల్ ఓట్ చోరీ

• నాపై బీజేపీ-బీఆర్ఎస్ కుట్ర • ప్రశ్నిస్తున్నందుకు కక్షగట్టారు

• ఓట్ల తొలగింపే లక్ష్యమన్న రేవంత్ • ప్రతిపక్షాలపై సంచలన ఆరోపణలు



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీజేపీ, బీఆర్ఎస్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్న ఓట్లను ఓటరు జాబితా నుంచి తొలగించేందుకు రెండు పార్టీలు కలిసి కుట్ర చేస్తున్నాయని అన్నారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను అడ్డుపెట్టుకుని ఈ ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. తనను నేరుగా ఎదుర్కోలేక రాజకీయంగా బలహీనపరిచే ప్రయత్నం చేస్తున్నాయని వ్యాఖ్యానించారు.

# 'చలో లోక్ భవన్' ఉద్రిక్తత



### ముట్టడికి కాంగ్రెస్ నేతల యత్నం

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నిర్వహించిన 'చలో లోక్ భవన్' కార్యక్రమం హైదరాబాద్‌లో ఉద్రిక్తతకు దారితీసింది. ఢిల్లీలో రాహుల్ గాంధీతో పాటు ప్రతిపక్ష నాయకులను అదుపులోకి తీసుకున్న చర్యలకు నిరసనగా కాంగ్రెస్ భారీ ర్యాలీ చేపట్టింది. నెక్లెస్ రోడ్ నుంచి లోక్ భవన్ వరకు వేలాది మంది కార్యకర్తలు, నాయకులు ర్యాలీలో పాల్గొన్నారు. పరిస్థితిని ముందుగానే అంచనా వేసిన పోలీసులు లోక్ భవన్ వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. (వివరాలు 2లో..)

# అర్హుడి ఒక్క ఓటు పోరాదు



• సర్ విషయంలో బీకేర్‌ఫుల్ • డూప్లికేట్లపై ఫోకస్ పెట్టండి

• బీఆర్ఎస్ శ్రేణులతో కేటీఆర్

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అర్హత ఉన్న ఒక్క ఓటరి పేరు కూడా ఓటరు జాబితా నుంచి తొలగిపోకుండా చూడాలని సూచించారు. అదే సమయంలో డూప్లికేట్ పేర్లు, అనర్హుల పేర్లను గుర్తించి జాబితా నుంచి తొలగించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఆగస్టు 3 వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పూర్తిస్థాయిలో ఈ ప్రక్రియలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. (2లో..)

## ప్రేమ కథా.. క్రైమ్ కథా.. ఏది నిజం?

2లో..

» ట్రైనీ ఐపీఎస్ ఎపిసోడ్‌లో కొత్త ట్విస్ట్

» మద్యం మత్తులో సూసైడ్ నోట్ రాశానేమో!

ప్రేమించుకున్నామంటారు... పెళ్లి చేసుకోవాలనుకున్నామంటారు... తర్వాత పెళ్లి వేరొకరితో అయిందంటారు... మళ్లీ ప్రేమ కొనసాగించాలని కోరిందంటారు... తిరస్కరించానంటారు... వీడియో పంపానంటారు... చివరకు కేసు పెట్టిందంటారు! ఇప్పుడు ఇదే కథ కోర్టు గడప దాకా చేరింది. ట్రైనీ ఐపీఎస్ అధికారుల వ్యవహారం చూస్తే ఇది పోలీసు శిక్షణ కథో, ప్రేమ విఫలమైన కథో, చట్టపరమైన పోరాటమో అర్థం కాకుండా మారింది. ఒకవైపు తీవ్ర ఆరోపణలు... మరోవైపు ప్రేమ పేరుతో వివరణలు... మధ్యలో సూసైడ్ నోట్ కూడా మద్యం మత్తులో రాశానేమో అన్న వాదన. విషం తాగలేదని వైద్యుల ప్రకటన మరో ట్విస్ట్. చివరికి నిజం ఏది? ఆరోపణలు నిజమా? లేక ప్రతీకారమేనా? అన్న ప్రశ్నలే ఇప్పుడు చర్చగా మారాయి.



## తెలంగాణకు కేంద్రం గుడ్ న్యూస్

బియ్యం సేకరణ భారీగా పెంపు • అదనంగా 8 లక్షల మెట్రిక్ టన్నులు

తెలంగాణ రైతులకు ఊరటనిచ్చే నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రం నుంచి బియ్యం సేకరణ లక్ష్యాన్ని 35 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 43 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచింది. అదనంగా 8 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సేకరించేందుకు కేంద్రం అంగీకరించింది. ఇది సుమారు 12 లక్షల మెట్రిక్ టన్నుల వరికి సమానమని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి తెలిపారు. (వివరాలు 2లో..)

# ఐక్యతకు కొత్త సంకేతం



### వేర్వేరు అడుగులు.. ఒకే లక్ష్యం
### ఇండియా కూటమి ఉమ్మడి వ్యూహం

నీట్ ప్రశ్నపత్రం లీక్ వివాదం దేశ రాజకీయాల్లో కీలక మలుపు తీసుకొచ్చింది. ఈ అంశంపై ఇండియా కూటమి పార్టీల మధ్య అరుదైన సమన్వయం కనిపించింది. పార్టీలు తమ తమ కార్యక్రమాలు విడివిడిగా నిర్వహించినా, కేంద్ర ప్రభుత్వంపై ఉమ్మడిగా ఒత్తిడి తీసుకురావడమే లక్ష్యంగా ముందుకు సాగాయి. వేర్వేరు మార్గాల్లో ప్రయాణించినా ఒకే లక్ష్యాన్ని సాధించే వ్యూహాన్ని అమలు చేశాయి. ప్రతిపక్ష ఐక్యతకు ఇది కొత్త సంకేతంగా రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. (2లో..)



3లో..

## ప్రతి నెలా ఓ పేపర్ లీక్

పదేళ్లలో 152 ప్రశ్నా పత్రాల లీకులు

పేపర్ లీక్‌లతో కుప్పకూలిన విద్యా వ్యవస్థ

ఒక్కరికైనా శిక్ష పడిందా.. రాహుల్ ఆరోపణలు

దేశంలో గత పదేళ్లుగా పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీలు విద్యా వ్యవస్థను తీవ్రంగా దెబ్బతీశాయని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ప్రతి నెలా సగటున ఒక ప్రశ్నపత్రం లీక్ అవుతోందని పేర్కొన్నారు. ఈ ఘటనల వల్ల దాదాపు 7.5 కోట్ల మంది విద్యార్థులు నష్టపోయారని తెలిపారు. దేశ భవిష్యత్తును నిర్మించే విద్యా వ్యవస్థను కొందరు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా ధ్వంసం చేస్తున్నారని విమర్శించారు. నీట్ అక్రమాలపై దేశవ్యాప్తంగా విద్యార్థులు చేస్తున్న ఆందోళనలకు ఇదే ప్రధాన కారణమని అన్నారు.



3లో..

## పోలీసులకు నోటీసులు


ఢిల్లీ పోలీసుల తీరుపై హైకోర్టు సీరియస్

సీసీటీవీ ఫుటేజ్ భద్రపరచాలన్న ఆదేశం

నీట్ ప్రశ్నపత్రం లీక్‌కు వ్యతిరేకంగా కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో జూలై 20న పార్లమెంట్ వరకు చేపట్టిన నిరసన ర్యాలీలో పోలీసులు అతిగా బలప్రయోగం చేశారన్న ఆరోపణలపై ఢిల్లీ హైకోర్టు కీలకంగా స్పందించింది. కేంద్ర ప్రభుత్వం, ఢిల్లీ పోలీసులకు నోటీసులు జారీ చేసింది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను నాలుగు వారాల్లో అఫిడవిట్ రూపంలో సమర్పించాలని ఆదేశించింది. కేసు తదుపరి విచారణను సెప్టెంబర్ 11కు వాయిదా వేసింది.

## నోట్ దిస్ పాయింట్

- కోర్టు సమయం వృథా చేయొద్దు
- సుమోటో విచారణకు సుప్రీంకోర్టు నో



3లో..

## దీక్షపై కీలక ప్రకటన

- విద్యార్థులపై చర్యలు తీసుకోమని హామీ ఇవ్వండి
- అప్పుడే నిరాహార దీక్ష విరమిస్తా..
- వాంగ్‌చుక్ డిమాండ్




# కొట్టుకున్నారు!

## గాంధీభవన్ వద్ద ఉద్రిక్తత

వివరాలు 2లో..

- బీజేపీ-కాంగ్రెస్ ఢిష్యుం ఢిష్యుం
- ర్యాలీలు.. అరెస్టులు.. రాళ్ల దాడులు

హైదరాబాద్‌లో బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఢిల్లీలో ప్రధానమంత్రి నివాసం వద్ద రాహుల్ గాంధీ చేపట్టిన ధర్నాకు నిరసనగా తెలంగాణ బీజేపీ గాంధీభవన్‌కు ర్యాలీ చేపట్టేందుకు ప్రయత్నించింది. ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ రోడ్డులో ఉన్న బీజేపీ రాష్ట్ర కార్యాలయం నుంచి గాంధీభవన్ వైపు బయలుదేరిన నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో భారీగా పోలీసులను మోహరించారు.



7లో..

## పెల్లెట్ గన్.. దెబ్బకు ఐ సైట్ గాన్

- ప్రాణాలు తీయదంటారు.. కళ్ల చూపు పోతుందెందుకు?
- దేశవ్యాప్తంగా చర్చకు దారి తీసిన పెల్లెట్ గన్‌లు
- పెల్లెట్ గన్‌లు మళ్లీ కలకలం.. ప్రజాస్వామ్యానికి కొత్త ప్రశ్నలు
- పెల్లెట్ గన్ వివాదం.. నిరసనల నియంత్రణా? ప్రాణాల ముప్పా?

ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కుపై ఉక్కుపాదం మోపిన ప్రతిసారీ ముందుగా వినిపించేది లాఠీల శబ్దం... ఇప్పుడు ఆ జాబితాలో పెల్లెట్ గన్‌లు కూడా చేరాయి. గుంపును చెదరగొట్టే "ప్రాణాంతకం కాని ఆయుధం"గా చెప్పుకునే ఈ తుపాకులు, ఎందరో జీవితాలను చీకటిలోకి నెట్టిన చేదు చరిత్రను మోస్తున్నాయి. కశ్మీర్‌లో వందలాది మంది కళ్ల చూపు కోల్పోయిన ఘటనలు ఇంకా మరువకముందే, ఢిల్లీలో నిరసనల సందర్భంగా మరో యువకుడి కంటి కింద నుంచి పెల్లెట్‌లు తొలగించాల్సి రావడం దేశాన్ని కలవరపెడుతోంది. గాయపడిన కళ్లలో నొప్పి మాత్రమే కాదు... ప్రజాస్వామ్యంపై పడిన గాయం కూడా కనిపిస్తోంది. శాంతిభద్రతల పేరుతో నిరసన గొంతులను అణిచివేయడం ఎంతవరకు సమంజసం? ప్రాణాలు తీయవని చెప్పే ఆయుధం... జీవితాంతం చూపును దూరం చేస్తే దాన్ని నిజంగా "సురక్షితం" అనాలా? ప్రజల ఆక్రందన, బాధ, భద్రతా బలగాల బాధ్యత మధ్య సమతుల్యత ఎక్కడ? ఇప్పుడు దేశం ఎదుట నిలిచింది కేవలం పెల్లెట్ గన్ వివాదం కాదు... ప్రజాస్వామ్యం భరించాల్సిన మరో కఠిన పరీక్ష.

# కొట్టుకున్నారు!



- గాంధీభవన్ వద్ద ఉద్రిక్తత
- బీజేపీ–కాంగ్రెస్ ఢిష్యుం ఢిష్యుం
- ర్యాలీలు.. అరెస్టులు.. రాళ్ల దాడులు

హైదరాబాద్‌లో బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఢిల్లీలో ప్రధానమంత్రి నివాసం వద్ద రాహుల్ గాంధీ చేపట్టిన ధర్నాకు నిరసనగా తెలంగాణ బీజేపీ గాంధీభవన్‌కు ర్యాలీ చేపట్టేందుకు ప్రయత్నించింది. ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ రోడ్డులో ఉన్న బీజేపీ రాష్ట్ర కార్యాలయం నుంచి గాంధీభవన్ వైపు బయలుదేరిన నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో భారీగా పోలీసులను మోహరించారు.

**రాంచందర్‌రావు అదుపులోకి**

తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావుతో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు ముందస్తు జాగ్రత్త చర్యగా అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని గోషామహల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ చర్యపై బీజేపీ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును ప్రభుత్వం హరించిందని ఆరోపించారు.

**రెండు పార్టీల కార్యకర్తల మధ్య ఘర్షణ**

బీజేపీ నాయకుల అదుపు తర్వాత పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. కాంగ్రెస్ కార్యకర్తలు బీజేపీ రాష్ట్ర కార్యాలయం వైపు వెళ్లేందుకు ప్రయత్నించారని సమాచారం. దీనిని బీజేపీ కార్యకర్తలు అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చెలరేగింది. కొద్దిసేపటికే రాళ్ల దాడులు జరిగాయని సమాచారం. ఈ ఘటనలో ఓ టెలివిజన్ ఛానల్ కెమెరామెన్‌తో పాటు పలువురు కార్యకర్తలు గాయపడ్డారు. వారిని సమీపంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. పోలీసులు వెంటనే జోక్యం చేసుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

**రాంచందర్‌రావు ఆరోపణలు**

విడుదల అనంతరం మీడియాతో మాట్లాడిన రాంచందర్‌రావు కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ప్రధానమంత్రి నివాసం వద్ద నిరసన చేపట్టడం ప్రమాదకర సంప్రదాయానికి నాంది అని అన్నారు. దేశంలో అశాంతి సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. "కాక్రోచ్ పార్టీ" పేరుతో జరుగుతున్న ఉద్యమాన్ని దేశ వ్యతిరేక శక్తులు హైజాక్ చేశాయని వ్యాఖ్యానించారు. నిజమైన విద్యార్థులు ఈ ఆందోళనల్లో కనిపించడం లేదని కూడా ఆరోపించారు.

# ప్రధాన్‌ను తొలగించాలి..

## లేదంటే మోదీ రాజీనామా చేయాలి

- కేంద్రంపై సీఎం రేవంత్ రెడ్డి దూకుడు
- కొడంగల్ వేదికగా ఘాటు విమర్శలు



నీట్ ప్రశ్నపత్రం లీక్ వివాదం, రాహుల్ గాంధీ నిర్బంధం అంశాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మాట్లాడిన ఆయన, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను వెంటనే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రధాన్‌ను తొలగించకపోతే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బాధ్యత వహించి రాజీనామా చేయాల్సి ఉంటుందన్నారు.

**• వీధి నుంచి పార్లమెంట్ వరకు పోరాటం**

ఎన్‌డీఏ ప్రభుత్వంపై కాంగ్రెస్ పోరాటం మరింత ఉధృతమవుతుందని రేవంత్ స్పష్టం చేశారు. వీధుల నుంచి పార్లమెంట్ వరకు కాంగ్రెస్ ఉద్యమం కొనసాగుతుందని ప్రకటించారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో యువత హక్కుల కోసం పోరాడతామని చెప్పారు. మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ నేతృత్వంలో ఈ ఉద్యమం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడాలనే సంకల్పంతో కాంగ్రెస్ కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు.

**• విద్యార్థులపై దాడులు అమానుషం**

జూలై 20న పార్లమెంట్ మార్చ్ సందర్భంగా విద్యార్థులపై జరిగిన పోలీసు చర్యలను రేవంత్ తీవ్రంగా ఖండించారు. మహిళల దుస్తులు చినిగిపోయేలా వ్యవహరించారని, యువకులను విచక్షణారహితంగా కొట్టారని ఆరోపించారు. పలువురు విద్యార్థులు కనిపించకుండా పోయారని, వారిని పోలీసులు తీసుకెళ్లారా లేక మరెవరైనా అపహరించారా అన్న సందేహాలు ఉన్నాయని వ్యాఖ్యానించారు. యువత గొంతును అణిచివేయాలని చేసే ప్రయత్నాలను ప్రజాస్వామ్యం అంగీకరించదని హెచ్చరించారు.

**• కేటీఆర్‌పైనా ఆరోపణలు**

భారత్ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పైనా రేవంత్ విమర్శలు గుప్పించారు. 2019లో ఇంటర్ పరీక్షల మూల్యాంకనంలో అక్రమాల కారణంగా 27 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని గుర్తు చేశారు. అదే సంస్థ పేరు మార్చుకుని సీబీఎస్‌ఈ పరీక్షల మూల్యాంకన ఒప్పందాన్ని పొందిందని ఆరోపించారు. టెండర్ నిబంధనలను ఆ సంస్థకు అనుకూలంగా రూపొందించారని చెప్పారు. కేంద్రం చర్యలు తీసుకోకపోవడం వల్లే తర్వాత నీట్ పరీక్షల్లో కూడా అక్రమాలకు అవకాశం ఏర్పడిందని ఆరోపించారు.

**• యువతకు కాంగ్రెస్ అండ**

దేశ యువత భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం ఆటలాడుతోందని రేవంత్ రెడ్డి విమర్శించారు. ప్రశ్నపత్రాల లీకేజీలు విద్యా వ్యవస్థపై విద్యార్థుల విశ్వాసాన్ని దెబ్బతీశాయని అన్నారు. యువతకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ వెనక్కి తగ్గదని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీని నిర్బంధించడం వల్ల ఆయన గొంతు మూయలేరని పేర్కొన్నారు. తెలంగాణ కాంగ్రెస్ నేతలు కూడా హైదరాబాద్‌లో నిరసన ర్యాలీ నిర్వహించి ధర్మేంద్ర ప్రధాన్ తొలగింపును డిమాండ్ చేశారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని కాంగ్రెస్ నాయకత్వం ప్రకటించింది.

# కొడంగల్ ఓట్ చోరీ

- నాపై బీజేపీ–బీఆర్ఎస్ కుట్ర
- ప్రశ్నిస్తున్నందుకు కక్షగట్టారు
- ఓట్ల తొలగింపే లక్ష్యమన్న రేవంత్
- ప్రతిపక్షాలపై సంచలన ఆరోపణలు

**కొడంగల్ విజయమే లక్ష్యమని వ్యాఖ్య**

కొడంగల్‌లో జరిగిన కాంగ్రెస్ బూత్ లెవల్ ఏజెంట్ల సమావేశంలో రేవంత్ మాట్లాడారు. తనను కొడంగల్‌లో ఓడించడమే బీజేపీ, బీఆర్ఎస్ ఉమ్మడి లక్ష్యమని అన్నారు. తాను గెలవకుండా చేస్తే రాష్ట్ర రాజకీయాల్లో పెద్ద పాత్ర పోషించకుండా అడ్డుకోవచ్చని ఆ పార్టీలు భావిస్తున్నాయని ఆరోపించారు. ఈ కారణంగానే కాంగ్రెస్‌కు మద్దతుగా ఉండే ఓటర్లను లక్ష్యంగా చేసుకున్నారని చెప్పారు.

**దళితులు, గిరిజనులు లక్ష్యమా?**

కొడంగల్‌లో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, మైనార్టీ వర్గాలకు చెందిన దాదాపు 90 శాతం మంది కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తారని రేవంత్ తెలిపారు. అందుకే ఆ వర్గాల ఓట్లను తొలగించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ప్రస్తుతం నియోజకవర్గంలో 78 శాతం ఓటర్ల నమోదు ప్రక్రియ పూర్తయిందని, మిగిలిన 22 శాతం ఓటర్ల వివరాలను కూడా వెంటనే పూర్తి చేయాలని బూత్ లెవల్ ఏజెంట్లకు సూచించారు.

**జులైలోనే ప్రక్రియ పూర్తి చేయాలి**

జులై నెలాఖరులోగా ప్రతి ఓటరి నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని రేవంత్ ఆదేశించారు. 2002 ఓటరు జాబితా వివరాలు, ప్రస్తుత నమోదు ప్రక్రియ మధ్య వ్యత్యాసాలు ఉంటే తగిన ఆధారాలు సమర్పించి ఓట్లు తొలగిపోకుండా చూడాలని సూచించారు. ఓటరు జాబితాలో పేరు లేకపోతే ఎన్నికల్లో ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు. ప్రతి అర్హుడి ఓటు జాబితాలో ఉండేలా కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. రాజకీయ కుట్రలను ప్రజల సహకారంతో తిప్పికొడతామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.



# 'చలో లోక్ భవన్' ఉద్రిక్తత




**ముట్టడికి కాంగ్రెస్ నేతల యత్నం**

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నిర్వహించిన 'చలో లోక్ భవన్' కార్యక్రమం హైదరాబాద్‌లో ఉద్రిక్తతకు దారితీసింది. ఢిల్లీలో రాహుల్ గాంధీతో పాటు ప్రతిపక్ష నాయకులను అదుపులోకి తీసుకున్న చర్యలకు నిరసనగా కాంగ్రెస్ భారీ ర్యాలీ చేపట్టింది. నెక్లెస్ రోడ్ నుంచి లోక్ భవన్ వరకు వేలాది మంది కార్యకర్తలు, నాయకులు ర్యాలీలో పాల్గొన్నారు. పరిస్థితిని ముందుగానే అంచనా వేసిన పోలీసులు లోక్ భవన్ వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

**నేతల అదుపు.. ర్యాలీ నిలిపివేత**

టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో సాగిన ర్యాలీ లోక్ భవన్ వద్దకు చేరుకోగానే పోలీసులు అడ్డుకున్నారు. మంత్రి దామోదర రాజనర్సింహ, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు మహ్మద్ అజారుద్దీన్, ఎమ్మెల్సీ బాల్మూరి వెంకట్ సహా పలువురు నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిరసన కార్యక్రమం కొనసాగకుండా వారిని అక్కడి నుంచి తరలించారు.

**ప్రజాస్వామ్య గొంతు నొక్కుతున్నారన్న కాంగ్రెస్**

రాహుల్ గాంధీతో పాటు ప్రతిపక్ష నేతల నిర్బంధం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని కాంగ్రెస్ ఆరోపించింది. ప్రజల తరఫున ప్రశ్నించే స్వరాలను అణిచివేసే ప్రయత్నమే ఈ చర్యలని పార్టీ నాయకులు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య సంప్రదాయాలను పాటించడం లేదని తీవ్రంగా మండిపడ్డారు. తమ పోరాటం ఇక్కడితో ఆగదని స్పష్టం చేశారు.

**నీట్ పేపర్ లీక్ అంశమే ప్రధాన డిమాండ్**

నీట్ ప్రశ్నాపత్రం లీక్ వ్యవహారంలో నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్నదే కాంగ్రెస్ ప్రధాన డిమాండ్‌గా నిలిచింది. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడిన ఘటనపై కేంద్రం బాధ్యత తీసుకోవాలని పార్టీ నేతలు డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం నిరసనలు కొనసాగిస్తామని కాంగ్రెస్ స్పష్టం చేసింది.

# తెలంగాణకు కేంద్రం గుడ్ న్యూస్

**బీజేపీ ఎంపీల విజ్ఞప్తికి స్పందన**

ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 202526 ప్రారంభానికి ముందు కేంద్ర, రాష్ట్ర అధికారుల సమక్షంలో 35 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సేకరణ లక్ష్యాన్ని నిర్ణయించారు. అయితే తెలంగాణ నుంచి మరింత బియ్యం కొనుగోలు చేయాలని జూలై 8న కిషన్ రెడ్డి సహా బీజేపీ ఎంపీలు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసి విజ్ఞప్తి చేశారు. ఆ విజ్ఞప్తిని సానుకూలంగా పరిశీలించిన కేంద్ర ప్రభుత్వం సేకరణ లక్ష్యాన్ని 43 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచింది.

**రైతులకు లాభం**

సేకరణ పెంపుతో రాష్ట్ర రైతులకు తమ ధాన్యాన్ని విక్రయించే అవకాశం మరింత విస్తరించనుంది. అదనంగా కొనుగోలు చేసే 8 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం రైతులకు ఆర్థికంగా ఊరటనివ్వనుందని కిషన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. రైతుల ఇబ్బందులను అర్థం చేసుకుని ఈ నిర్ణయం తీసుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

**రాష్ట్ర ప్రభుత్వంపై బాధ్యత**

కేంద్రం ఇచ్చిన ఈ అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వినియోగించుకోవాలని కిషన్ రెడ్డి సూచించారు. అదనంగా సేకరించే బియ్యాన్ని నిర్ణీత గడువులోగా భారత ఆహార సంస్థకు (ఎఫ్‌సీఐ) అప్పగించాలని కోరారు. గత మార్కెటింగ్ సీజన్లలో కూడా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన గడువులో బియ్యం అప్పగించడంలో విఫలమై పలుమార్లు గడువు పొడిగింపులు కోరిందని ఆయన విమర్శించారు. ఈసారి అలాంటి పరిస్థితి రాకుండా సమర్థంగా వ్యవహరిస్తేనే కేంద్రం ఇచ్చిన అదనపు సేకరణ నిర్ణయం రైతులకు పూర్తిస్థాయిలో ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు.

# ప్రేమ కథా.. క్రైమ్ కథా.. నిజం ఏది?

- ట్రైనీ ఐపీఎస్ ఎపిసోడ్‌లో కొత్త ట్విస్ట్
- మద్యం మత్తులో సూసైడ్ నోట్ రాశానేమో!



ట్రైనీ ఐపీఎస్ అధికారి ములగాని ఉదయ్ కృష్ణారెడ్డి వ్యవహారం మరో కీలక మలుపు తిరిగింది. తనపై నమోదైన కేసును కొట్టివేయాలని తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన ఆయన పిటిషన్‌లో పలు సంచలన విషయాలు వెల్లడించారు. తాను రాసినట్లు చెప్పబడుతున్న సూసైడ్ నోట్ కూడా మద్యం మత్తులో రాసి ఉండొచ్చని, ఆ నోట్ రాసిన విషయం కూడా తనకు గుర్తులేదని వైద్యుల అభిప్రాయాన్ని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. మరోవైపు, విషం సేవించలేదని, అధికంగా మద్యం సేవించడం వల్లే స్పృహ కోల్పోయినట్లు వైద్యులు స్పష్టం చేశారు. ఆస్పత్రిలో చికిత్స అనంతరం ఉదయ్ బుధవారం డిశ్చార్జ్ అయ్యారు.

**ప్రేమలో ఉన్నాం.. పెళ్లి నిర్ణయం తీసుకున్నాం**

ముస్సోరిలో శిక్షణ పొందుతున్న సమయంలో ఫిర్యాదు చేసిన మహిళా ట్రైనీ ఐపీఎస్ అధికారితో ప్రేమలో ఉన్నానని ఉదయ్ కోర్టుకు తెలిపారు. ఇద్దరి మధ్య పరస్పర అంగీకారంతో మానసిక, శారీరక సాన్నిహిత్యం ఏర్పడిందని పేర్కొన్నారు. సర్వీస్‌లో చేరిన తర్వాత వివాహం చేసుకోవాలని కూడా నిర్ణయించుకున్నామని వెల్లడించారు. అయితే తనకు మరో యువతితో సంబంధం ఉందనే అనుమానంతో ఆమె మే నెలలో ఓ ఐఏఎస్ అధికారిని వివాహం చేసుకుందని పిటిషన్‌లో వివరించారు.

**సంబంధం కొనసాగించాలని కోరింది**

హైదరాబాద్ అకాడమీకి వచ్చిన తర్వాత తనకు మరో మహిళతో సంబంధం లేదని తెలుసుకున్న ఆమె మళ్లీ తన గదికి వచ్చిందని ఉదయ్ తెలిపారు. తిరిగి సంబంధాన్ని కొనసాగించాలని కోరిందని చెప్పారు. అప్పటికే ఆమెకు వివాహం కావడంతో తాను నిరాకరించినట్లు పేర్కొన్నారు. అయినా ఫోన్లు చేయడం, తరచూ గదికి రావడం కొనసాగిందని చెప్పారు. ఈ విషయం తెలుసుకున్న ఆమె భర్త ప్రశ్నించడంతో, తానే వేధిస్తున్నానని ఆమె భర్తకు చెప్పిందని ఆరోపించారు.

**వీడియో పంపానన్న ఉదయ్**

ఆమె భర్త తనకు ఫోన్ చేసి నిలదీయడంతో గతంలో తమ మధ్య ఉన్న సంబంధాన్ని వివరించినా నమ్మలేదని ఉదయ్ తెలిపారు. దీంతో ముస్సోరిలో ఇద్దరూ సన్నిహితంగా ఉన్న వీడియోను ఆమె భర్తకు పంపినట్లు పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆ వీడియో కారణంగా వారి దాంపత్య జీవితంలో విభేదాలు వచ్చాయని చెప్పారు. అదే కారణంగా తనపై పగ పెంచుకుని తప్పుడు ఆరోపణలతో పోలీసులకు ఫిర్యాదు చేశారని వాదించారు. తమ సంబంధాన్ని నిరూపించే ఫొటోలు, వీడియోలు, డిజిటల్ ఆధారాలు తన వద్ద ఉన్నాయని కూడా కోర్టుకు తెలిపారు.

**తీవ్ర ఆరోపణలు.. దర్యాప్తు కొనసాగింపు**

మరోవైపు మహిళా ట్రైనీ ఐపీఎస్ అధికారి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా అత్తాపూర్ పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అసభ్యకర సందేశాలు పంపడం, వేధింపులు, మొబైల్ లాక్కోవడం, గదిలో నిర్బంధించడం, శారీరక దాడి, కత్తితో బెదిరించడం, రహస్యంగా వీడియో చిత్రీకరించడం, ఆ వీడియోతో బ్లాక్‌మెయిల్ చేయడం వంటి తీవ్రమైన ఆరోపణలు ఫిర్యాదులో ఉన్నాయి. ఈ కేసు దర్యాప్తును మహిళా ఇన్‌స్పెక్టర్ జ్యోత్స్నకు అప్పగించారు. ఫిర్యాదుదారు, నిందితుడు సమర్పించే డిజిటల్ ఆధారాలు, వాట్సాప్ చాట్లు, వీడియోలు, ఫోన్ డేటా, సాక్షుల వాంగ్మూలాలను పరిశీలించిన తర్వాత తదుపరి చర్యలు తీసుకుంటామని పోలీసులు వెల్లడించారు. ప్రస్తుతం కేసు విచారణ ప్రారంభ దశలో కొనసాగుతోంది.

# ఐక్యతకు కొత్త సంకేతం

- వేర్వేరు అడుగులు.. ఒకే లక్ష్యం
- ఇండియా కూటమి ఉమ్మడి వ్యూహం




నీట్ ప్రశ్నపత్రం లీక్ వివాదం దేశ రాజకీయాల్లో కీలక మలుపు తీసుకొచ్చింది. ఈ అంశంపై ఇండియా కూటమి పార్టీల మధ్య అరుదైన సమన్వయం కనిపించింది. పార్టీలు తమ తమ కార్యక్రమాలు విడివిడిగా నిర్వహించినా, కేంద్ర ప్రభుత్వంపై ఉమ్మడిగా ఒత్తిడి తీసుకురావడమే లక్ష్యంగా ముందుకు సాగాయి. వేర్వేరు మార్గాల్లో ప్రయాణించినా ఒకే లక్ష్యాన్ని సాధించే వ్యూహాన్ని అమలు చేశాయి. ప్రతిపక్ష ఐక్యతకు ఇది కొత్త సంకేతంగా రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

**ఉదయం సమావేశం.. సాయంత్రం ఆందోళనలు**

జూలై 21న జరిగిన ఇండియా కూటమి సమావేశంలో విద్యార్థుల ఉద్యమానికి పూర్తి మద్దతు ఇవ్వాలని ఏకాభిప్రాయం వ్యక్తమైంది. ప్రశ్నపత్రాల లీకేజీలపై పార్లమెంట్‌లో మాత్రమే కాకుండా ప్రజల మధ్య కూడా పోరాటం కొనసాగించాలని నిర్ణయించారు. రాష్ట్రపతి భవన్ వరకు ర్యాలీ సహా పలు ప్రతిపాదనలు చర్చకు వచ్చినప్పటికీ వాటిని చివరకు పక్కన పెట్టారు. పరిస్థితులకు అనుగుణంగా విడివిడిగా నిరసనలు చేపట్టాలని నిర్ణయించారు.

**రాహుల్ నేతృత్వంలో కాంగ్రెస్ నిరసన**

పార్లమెంట్‌లో చర్చ కోరిన తర్వాత రాహుల్ గాంధీ కాంగ్రెస్ ఎంపీలతో కలిసి ప్రధానమంత్రి నివాసం వద్దకు వెళ్లి ధర్నా చేపట్టారు. పోలీసులు ఆయనతో పాటు పలువురు ప్రతిపక్ష నాయకులను అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు వామపక్ష ఎంపీలు జంతర్‌మంతర్‌కు వెళ్లి విద్యార్థులకు సంఘీభావం ప్రకటించారు. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ కూడా అనంతరం రాహుల్ గాంధీ నిరసనలో చేరి అరెస్టయ్యారు.

**ఇతర పార్టీల మద్దతు**

ఎన్‌సీపీ (శరద్ పవార్ వర్గం) ఎంపీ సుప్రియా సూలే కాంగ్రెస్ నిరసనలో పాల్గొన్నారు. శరద్ పవార్ జంతర్‌మంతర్‌కు వెళ్లి విద్యార్థులను పరామర్శించారు. శివసేన (ఉద్ధవ్ ఠాక్రే వర్గం) అధినేత ఉద్ధవ్ ఠాక్రే కూడా ఉద్యమకారులను కలిసి మద్దతు ప్రకటించారు. శాంతియుత నిరసనలకు బలప్రయోగంతో సమాధానం చెప్పడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ప్రతిపక్ష నేతలు విమర్శించారు.

**ప్రభుత్వంపై ఉమ్మడి ఒత్తిడి**

గత పన్నెండేళ్లలో 152 పోటీ పరీక్షల ప్రశ్నపత్రాలు లీక్ అయ్యాయని ప్రతిపక్షం ఆరోపిస్తోంది. ఈ అంశంపై పార్లమెంట్‌లో పూర్తి స్థాయి చర్చ జరగాలని డిమాండ్ చేస్తోంది. విద్యార్థుల భవిష్యత్తును కాపాడేందుకు పారదర్శక పరీక్షా వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరుతోంది. వేర్వేరు వేదికలపై ఆందోళనలు నిర్వహించినా కేంద్ర ప్రభుత్వాన్ని ఒకే లక్ష్యంతో నిలదీయాలనే వ్యూహాన్ని ఇండియా కూటమి అమలు చేస్తోంది. ఈ సమన్వయం భవిష్యత్ రాజకీయ పరిణామాలపై కూడా ప్రభావం చూపే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# అర్హుడి ఒక్క ఓటు పోరాదు

- సర్ విషయంలో బీకేర్‌ఫుల్
- డూప్లికేట్లపై ఫోకస్ పెట్టండి
- బీఆర్ఎస్ శ్రేణులతో కేటీఆర్



ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అర్హత ఉన్న ఒక్క ఓటరి పేరు కూడా ఓటరు జాబితా నుంచి తొలగిపోకుండా చూడాలని సూచించారు. అదే సమయంలో డూప్లికేట్ పేర్లు, అనర్హుల పేర్లను గుర్తించి జాబితా నుంచి తొలగించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఆగస్టు 3 వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పూర్తిస్థాయిలో ఈ ప్రక్రియలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

**సమీక్ష సమావేశంలో కీలక చర్చ**

హైదరాబాద్‌లోని నందినగర్ నివాసంలో ఎస్ఐఆర్ కమిటీతో కేటీఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు జరిగిన పనుల పురోగతి, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలపై నాయకులతో చర్చించారు. లక్షలాది మంది ఓటర్ల వివరాలు అసంపూర్తిగా ఉండటంతో వారి పేర్లు నోటీస్ కేటగిరీలోకి వెళ్లాయని సమావేశంలో వెల్లడైంది. అలాంటి ఓటర్లకు నోటీసులు అందిన వెంటనే పార్టీ కార్యకర్తలు సహాయం చేయాలని కేటీఆర్ ఆదేశించారు.

**ఆగస్టు 10 కీలక దశ**

ఆగస్టు 10న ముసాయిదా ఓటరు జాబితా విడుదలైన తర్వాత అసలు ప్రక్రియ మొదలవుతుందని కేటీఆర్ తెలిపారు. ఆ జాబితాను పూర్తిగా పరిశీలించాలని నాయకులకు సూచించారు. అర్హుల పేర్లు తప్పిపోయి ఉంటే క్లెయిమ్‌లు దాఖలు చేయాలని, డూప్లికేట్ పేర్లు ఉంటే అభ్యంతరాలు నమోదు చేయాలని చెప్పారు. ఓటరు జాబితా ఖచ్చితత్వంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు.

**బూత్ స్థాయిలో సమన్వయం పెంచాలి**

ఎస్ఐఆర్‌ను సాధారణ కార్యక్రమంగా కాకుండా ప్రత్యేక మిషన్‌గా తీసుకోవాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. నియోజకవర్గ ఇన్‌చార్జీలు, సభ్యత్వ ఇన్‌చార్జీలు, ప్రధాన కార్యదర్శులు, కోఆర్డినేటర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి బూత్ స్థాయి వరకు పార్టీ వ్యవస్థను బలోపేతం చేయాలని చెప్పారు. వెనుకబడిన జిల్లాలు, నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రతిరోజూ పురోగతిని సమీక్షించాలని ఆదేశించారు. ప్రతి అర్హుడి ఓటు హక్కు పరిరక్షణే పార్టీ ప్రధాన లక్ష్యమని కేటీఆర్ స్పష్టం చేశారు.

# ప్రతి నెలా ఓ పేపర్ లీక్

## పదేళ్లలో 152 ప్రశ్నా పత్రాల లీకులు
## పేపర్ లీక్‌లతో కుప్పకూలిన విద్యా వ్యవస్థ
## ఒక్కరికైనా శిక్ష పడిందా.. రాహుల్ ఆరోపణలు



దేశంలో గత పదేళ్లుగా పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీలు విద్యా వ్యవస్థను తీవ్రంగా దెబ్బతీశాయని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ప్రతి నెలా సగటున ఒక ప్రశ్నపత్రం లీక్ అవుతోందని పేర్కొన్నారు. ఈ ఘటనల వల్ల దాదాపు 7.5 కోట్ల మంది విద్యార్థులు నష్టపోయారని తెలిపారు. దేశ భవిష్యత్తును నిర్మించే విద్యా వ్యవస్థను కొందరు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా ధ్వంసం చేస్తున్నారని విమర్శించారు. నీట్ అక్రమాలపై దేశవ్యాప్తంగా విద్యార్థులు చేస్తున్న ఆందోళనలకు ఇదే ప్రధాన కారణమని అన్నారు.

### 152 పేపర్ లీక్‌లు.. ఒక్కరికీ శిక్ష లేదు

గత పదేళ్లలో కనీసం 152 ప్రశ్నపత్రాల లీక్‌లు జరిగాయని రాహుల్ గాంధీ వెల్లడించారు. ఇది కూడా పూర్తి సంఖ్య కాదని, అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా చేసిన అంచనా మాత్రమేనని చెప్పారు. ఇన్ని ఘటనలు జరిగినప్పటికీ ఒక్కరికీ శిక్ష పడలేదని విమర్శించారు. విద్యార్థుల జీవితాలతో ఆటలాడిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోలేకపోయిందని ఆరోపించారు. ప్రశ్నపత్రాల లీకేజీల వెనుక ఉన్న వ్యవస్థను వెలికితీయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు.

### విద్యార్థులపై ఎందుకు దాడులు?

ప్రశాంతంగా నిరసనలు చేస్తున్న విద్యార్థులపై భద్రతా బలగాలను ప్రయోగించడం ఎందుకని రాహుల్ ప్రశ్నించారు. విద్యార్థులు కోరుతున్నది ప్రత్యేక హక్కులు కాదని, న్యాయమైన పరీక్షా విధానం మాత్రమేనని చెప్పారు. దేశానికి తాము అర్హులైన పారదర్శక విద్యా వ్యవస్థను ఇవ్వాలని అడుగుతున్నారని పేర్కొన్నారు. అలాంటి విద్యార్థులపై ఆయుధాలు గురిపెట్టడం, లాఠీలతో కొట్టడం, అవమానించడం ఏ ప్రజాస్వామ్యంలోనూ సమర్థనీయం కాదని విమర్శించారు.

### ఒత్తిడితో ప్రాణాలు కోల్పోతున్న విద్యార్థులు

పరీక్షల లీకేజీల కారణంగా విద్యార్థులు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారని రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. నెలల తరబడి కష్టపడి చదివిన తర్వాత చివరి క్షణంలో ప్రశ్నపత్రం లీక్ అయిందని తెలిసి అనేక మంది తీవ్ర నిరాశకు గురవుతున్నారని అన్నారు. కొందరు విద్యార్థులు ఆత్మహత్యలకు కూడా పాల్పడిన ఘటనలను గుర్తు చేశారు. యువత భవిష్యత్తు ఇలా అనిశ్చితిలో పడిపోవడం దేశానికి ప్రమాదకర సంకేతమని హెచ్చరించారు.

### రూ.1.4 లక్షల కోట్ల బడ్జెట్ ఫలితం ఇదేనా?

దేశ ప్రజలు చెల్లించే పన్నులతో కేంద్ర ప్రభుత్వం విద్య కోసం రూ.1.4 లక్షల కోట్ల బడ్జెట్ కేటాయిస్తోందని రాహుల్ గుర్తుచేశారు. అంత భారీ వ్యయం చేస్తున్నప్పటికీ విద్యార్థులకు నమ్మకమైన పరీక్షా వ్యవస్థను కల్పించలేకపోవడం దురదృష్టకరమని అన్నారు. విద్యార్థులు కోరుతున్నది పారదర్శకత, నిష్పాక్షికత, అందుబాటులో ఉండే విద్య మాత్రమేనని స్పష్టం చేశారు. ప్రశ్నపత్రాల లీకేజీలు పరీక్షలపై యువత నమ్మకాన్ని పూర్తిగా దెబ్బతీశాయని పేర్కొన్నారు. విద్యా వ్యవస్థను రాజకీయాలకు అతీతంగా రక్షించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటేనే విద్యార్థుల్లో విశ్వాసం పునరుద్ధరించగలమని రాహుల్ గాంధీ అభిప్రాయపడ్డారు.

# దీక్షపై కీలక ప్రకటన

## విద్యార్థులపై చర్యలు తీసుకోబోమని హామీ ఇవ్వండి
## అప్పుడే నిరాహార దీక్ష విరమిస్తా.. వాంగ్‌చుక్ డిమాండ్



నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వ జవాబుదారీతనాన్ని కోరుతూ నిరాహార దీక్ష చేస్తున్న సామాజిక కార్యకర్త సోనం వాంగ్‌చుక్ మరోసారి తన వైఖరిని స్పష్టం చేశారు. విద్యార్థులపై ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకోబోమని కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇస్తేనే తాను నిరాహార దీక్షను విరమిస్తానని ప్రకటించారు. అలాంటి హామీ లభించకపోతే నిరవధికంగా దీక్ష కొనసాగుతుందని వెల్లడించారు. యువత న్యాయమైన విద్యా వ్యవస్థ కోసం మాత్రమే పోరాడుతోందని ఆయన పేర్కొన్నారు.

### కేంద్ర మంత్రులకు లేఖ

కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా, కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్‌కు సోనం వాంగ్‌చుక్ లేఖ రాశారు. ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థులపై ప్రతీకార చర్యలు తీసుకోబోమని స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరారు. ఉద్యమం పూర్తిగా శాంతియుతంగా సాగుతోందని, యువత ప్రజాస్వామ్య పద్ధతుల్లో తమ ఆవేదనను వ్యక్తం చేస్తోందని వివరించారు. విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతినకుండా ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.

### 25వ రోజుకు చేరిన దీక్ష

జూన్ 28న ప్రారంభమైన నిరాహార దీక్ష ప్రస్తుతం 25వ రోజుకు చేరింది. ఇటీవల ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద పోలీసులు ఆయనను అక్కడి నుంచి తరలించారు. అనంతరం ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా గురుగ్రామ్‌లోని మెదాంత ఆస్పత్రికి మార్చారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నప్పటికీ నిరాహార దీక్షను మాత్రం కొనసాగిస్తున్నారు. దీక్ష విరమించాలని పలువురు కోరినా, విద్యార్థులకు న్యాయం జరిగే వరకు వెనక్కి తగ్గబోనని స్పష్టం చేశారు.

### ప్రభుత్వ హామీలపై ఆశలు

మెదాంత ఆస్పత్రిలో కేంద్ర మంత్రులు తనను పరామర్శించారని వాంగ్‌చుక్ వెల్లడించారు. నీట్ ప్రశ్నపత్రం లీక్ ఘటన కారణంగా ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు తగిన పరిహారం ఇవ్వడంపై పరిశీలిస్తామని, ఈ అంశంపై పార్లమెంట్‌లో చర్చ జరిపే అవకాశాన్ని కూడా పరిశీలిస్తామని మంత్రులు హామీ ఇచ్చినట్లు తెలిపారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా డిమాండ్‌పై కూడా చర్చ జరిగే అవకాశముందని పేర్కొన్నారు.

### విద్యార్థుల కోసమే పోరాటం

గత కొన్ని గంటల్లో దాదాపు 65 మంది పార్లమెంట్ సభ్యులు దీక్ష విరమించాలని తనను కోరినట్లు వాంగ్‌చుక్ తెలిపారు. తాను కూడా తిరిగి విద్యా రంగంలో సేవ చేయాలని కోరుకుంటున్నానని చెప్పారు. అయినప్పటికీ ఉద్యమానికి కేంద్రంగా నిలిచిన విద్యార్థుల భవిష్యత్తును పణంగా పెట్టి దీక్షను ముగించలేనని స్పష్టం చేశారు. విద్యార్థులపై ఎలాంటి కేసులు నమోదు చేయబోమని ప్రభుత్వం ప్రకటిస్తే వెంటనే నిరాహార దీక్షను విరమిస్తానని తెలిపారు. ప్రజాస్వామ్య హక్కులను గౌరవిస్తూ శాంతియుత ఉద్యమాలకు రక్షణ కల్పించాలని కేంద్రాన్ని మరోసారి కోరారు.

# పోలీసులకు నోటీసులు

## ఢిల్లీ పోలీసుల తీరుపై హైకోర్టు సీరియస్
## సీసీటీవీ ఫుటేజ్ భద్రపరచాలన్న ఆదేశం



నీట్ ప్రశ్నపత్రం లీక్‌కు వ్యతిరేకంగా కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో జూలై 20న పార్లమెంట్ వరకు చేపట్టిన నిరసన ర్యాలీలో పోలీసులు అతిగా బలప్రయోగం చేశారన్న ఆరోపణలపై ఢిల్లీ హైకోర్టు కీలకంగా స్పందించింది. కేంద్ర ప్రభుత్వం, ఢిల్లీ పోలీసులకు నోటీసులు జారీ చేసింది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను నాలుగు వారాల్లో అఫిడవిట్ రూపంలో సమర్పించాలని ఆదేశించింది. కేసు తదుపరి విచారణను సెప్టెంబర్ 11కు వాయిదా వేసింది.

### ఫుటేజ్ భద్రపరచాలన్న ఆదేశం

ప్రధాన న్యాయమూర్తి డీకే ఉపాధ్యాయ, జస్టిస్ తేజస్ కారియా ధర్మాసనం ఈ వ్యవహారంపై విచారణ చేపట్టింది. నిరసన సందర్భంగా జరిగిన పోలీసు చర్యలకు సంబంధించిన అన్ని ఆధారాలను భద్రపరచాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. సీసీటీవీ ఫుటేజ్, వీడియో చిత్రీకరణ, ఇతర రికార్డులను ఢిల్లీ పోలీసుల నిబంధనల ప్రకారం సురక్షితంగా ఉంచాలని పేర్కొంది. భవిష్యత్ విచారణలో ఈ ఆధారాలు కీలకంగా మారే అవకాశం ఉందని ధర్మాసనం అభిప్రాయపడింది.

### అతిగా బలప్రయోగమా?

పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాదులు ఎన్. హరిహరన్, వికాస్ సింగ్, గోపాల్ శంకరనారాయణన్ వాదనలు వినిపించారు. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న వారిపై పోలీసులు అవసరానికి మించిన బలప్రయోగం చేశారని ఆరోపించారు. మహిళలు, చిన్నారులు కూడా పోలీసు చర్యలకు గురయ్యారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. రాజ్యాంగం కల్పించిన శాంతియుత నిరసన హక్కును అణచివేయడం సరైన చర్య కాదని వాదించారు. ఈ ఘటనపై స్వతంత్ర దర్యాప్తుకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

### కేంద్రం వాదన ఇదే

కేంద్ర ప్రభుత్వ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్.వి. రాజు వాదనలు వినిపించారు. దాఖలైన పిటిషన్లు ప్రధానంగా సామాజిక మాధ్యమాల్లో ప్రచారమైన పోస్టుల ఆధారంగా ఉన్నాయని తెలిపారు. అలాంటి సమాచారంతో దాఖలైన పిటిషన్లను స్వీకరించలేమని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆరోపణలకు బలమైన ఆధారాలు లేవని కోర్టుకు వివరించారు. పూర్తి సమాధానాన్ని అఫిడవిట్ రూపంలో సమర్పిస్తామని తెలిపారు.

### విచారణపై దేశవ్యాప్తంగా దృష్టి

నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారం ఇప్పటికే దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారి తీసింది. అదే అంశంపై జరిగిన నిరసనల్లో పోలీసుల వ్యవహారం కూడా ఇప్పుడు న్యాయస్థానం ముందుకు చేరింది. సీసీటీవీ ఫుటేజ్ భద్రపరచాలని హైకోర్టు ఇచ్చిన ఆదేశాలు ఈ కేసులో కీలక మలుపుగా భావిస్తున్నారు. పోలీసుల చర్యలు సముచితమా, లేక హద్దులు దాటాయా అన్న అంశంపై విచారణలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఈ కేసు తీర్పు భవిష్యత్‌లో శాంతియుత నిరసనల నిర్వహణ, పోలీసుల విధి నిర్వహణపై కూడా ప్రభావం చూపే అవకాశముందని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# నీట్ దుమారం.. స్తంభించిన పార్లమెంట్

- చర్చ కాదు.. మంత్రి రాజీనామా చేయాలి
- నీట్‌పై ఉభయ సభల్లో విపక్షాల దూకుడు



నీట్ ప్రశ్నపత్రం లీక్ వివాదం పార్లమెంట్ ఉభయ సభలను మరోసారి స్తంభింపజేసింది. ప్రతిపక్ష సభ్యుల నిరసనలతో లోక్‌సభ, రాజ్యసభ బుధవారం పలుమార్లు వాయిదా పడ్డాయి. జంతర్ మంతర్ వద్ద జరిగిన నిరసనలపై పోలీసుల చర్యలను కూడా ప్రతిపక్షం తీవ్రంగా వ్యతిరేకించింది. కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీలు నల్ల దుస్తులు ధరించి సభకు హాజరై నిరసన వ్యక్తం చేశారు. దీంతో సభలో నినాదాలు, ఆందోళనల మధ్య సాధారణ కార్యక్రమాలు కొనసాగలేకపోయాయి.

### చర్చకు సిద్ధమన్న కేంద్రం

పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ప్రభుత్వం నీట్ అంశంపై సమగ్ర చర్చకు సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. చర్చ ఏ నిబంధన కింద, ఎప్పుడు, ఎంతసేపు నిర్వహించాలన్నది సభాపతి అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకుని నిర్ణయిస్తారని చెప్పారు. ప్రభుత్వం తీసుకున్న చర్యలను దేశ ప్రజలకు వివరించేందుకు విస్తృత చర్చ అవసరమని అభిప్రాయపడ్డారు. వీధుల్లో నిరసనలు చేయడం కంటే పార్లమెంట్‌లో చర్చించడం ప్రజాస్వామ్యానికి మంచిదని సూచించారు.

### రాజీనామాపై ప్రతిపక్షం పట్టు

ప్రతిపక్షం మాత్రం విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనే డిమాండ్‌పై వెనక్కి తగ్గలేదు. దేశవ్యాప్తంగా విద్యార్థులు ఆందోళన చెందుతున్న సమయంలో ఈ అంశానికే పార్లమెంట్ అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని కాంగ్రెస్ నేత కే.సి. వేణుగోపాల్ కోరారు. చర్చకు ముందు మంత్రి పదవికి రాజీనామా చేయాలని ప్రతిపక్షం స్పష్టం చేసింది. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ కూడా విద్యార్థుల ప్రయోజనాలు దెబ్బతింటే వీధుల్లోకి రావడం తప్పదని వ్యాఖ్యానించారు.

### రాజ్యసభలోనూ అదే పరిస్థితి

రాజ్యసభలో కూడా ఇదే అంశంపై తీవ్ర వాగ్వాదం జరిగింది. కిరణ్ రిజిజు మరోసారి ప్రభుత్వం అన్ని కీలక అంశాలపై చర్చకు సిద్ధంగా ఉందని ప్రకటించారు. ప్రతిపక్షం సభను అడ్డుకోవడం వల్ల ప్రభుత్వం తీసుకున్న చర్యలను ప్రజలకు వివరించే అవకాశం కోల్పోతున్నామని అన్నారు. సభా నాయకుడు జేపీ నడ్డా కూడా ప్రతిపక్ష వైఖరిని తప్పుబట్టారు. పార్లమెంట్ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఇండియా కూటమి వ్యవహరిస్తోందని విమర్శించారు.

### ప్రతిష్టంభన కొనసాగుతూనే

ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే మాత్రం రూల్ 267 కింద చర్చ జరగాలని పట్టుబట్టారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అనంతరమే చర్చలో పాల్గొంటామని స్పష్టం చేశారు. అయితే రూల్ 267 అత్యంత అరుదైన సందర్భాల్లో మాత్రమే అమలులోకి వస్తుందని రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ గుర్తు చేశారు. ఇరు పక్షాలు తమ తమ వైఖరిపై రాజీ పడకపోవడంతో లోక్‌సభ, రాజ్యసభ రెండూ రోజంతా ప్రతిష్టంభనలోనే కొనసాగాయి. దీంతో నీట్ వివాదం రాజకీయంగా మరింత వేడెక్కింది.



# నోట్ దిస్ పాయింట్

- కోర్టు సమయం వృథా చేయొద్దు
- సుమోటో విచారణకు సుప్రీం నో

ఢిల్లీలో జూలై 20న జరిగిన కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) 'చలో పార్లమెంట్' నిరసనలో విద్యార్థులపై పోలీసులు అతిగా బలప్రయోగం చేశారన్న ఆరోపణలపై సుప్రీంకోర్టు సుమోటోగా విచారణ చేపట్టేందుకు నిరాకరించింది. ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ అంశంపై వెంటనే జోక్యం చేసుకునే ఉద్దేశం లేదని స్పష్టం చేసింది. కోర్టు ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా చర్చకు దారి తీసింది.

### 'మా సమయం వృథా చేయొద్దు'

విద్యార్థులపై పోలీసుల దాడులకు సంబంధించిన వీడియో ఆధారాలు ఉన్నాయని ఓ న్యాయవాది ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. వీడియోలను పరిశీలించాలని కోరగా ప్రధాన న్యాయమూర్తి స్పందిస్తూ, "మా సమయం వృథా చేయొద్దు... మీ సమయం కూడా వృథా చేసుకోవద్దు" అని వ్యాఖ్యానించారు. వీడియోలు చూసేందుకు తమకు సమయం లేదని స్పష్టంగా చెప్పారు. దీంతో అత్యవసర విచారణ కోరిన విజ్ఞప్తిని ధర్మాసనం తిరస్కరించింది.

### విద్యార్థుల డిమాండ్లు

సీజేపీ ఆధ్వర్యంలో వేలాది మంది విద్యార్థులు 'చలో పార్లమెంట్' కార్యక్రమంలో పాల్గొన్నారు. నీట్ పరీక్షలు పారదర్శకంగా నిర్వహించాలని, జాతీయ పరీక్షల సంస్థలో సంస్కరణలు చేపట్టాలని, ప్రశ్నపత్రాల లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసన పూర్తిగా శాంతియుతంగా సాగుతుండగా పోలీసులు లాఠీచార్జి, టియర్‌గ్యాస్ ప్రయోగించారని పిటిషనర్ కోర్టుకు వివరించారు.

### రాజకీయంగా వేడెక్కిన వివాదం

నిరసనలపై పోలీసుల చర్యలు రాజకీయ దుమారానికి దారి తీశాయి. పలువురు ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంట్‌లో నిరసన చేపట్టారు. అనంతరం ప్రధాన మంత్రి నివాసానికి వెళ్లేందుకు ప్రయత్నించగా వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విద్యార్థులపై జరిగిన చర్యలకు ప్రధాని క్షమాపణ చెప్పాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ధర్మేంద్ర ప్రధాన్‌తో పాటు కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా బాధ్యత వహించాలని ప్రతిపక్షం కోరుతోంది.

# విద్యార్థుల పేరుతో రాజకీయాలా?

- పేపర్ లీక్‌లపై రాహుల్‌కు నడ్డా కౌంటర్



నీట్ ప్రశ్నపత్రం లీక్ వివాదంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలకు కేంద్ర ప్రభుత్వం గట్టిగా ప్రతిస్పందించింది. కేంద్ర మంత్రి జేపీ నడ్డా రాహుల్ గాంధీపై తీవ్ర విమర్శలు చేశారు. బీజేపీ పాలనలో పదేళ్లలో 152 పేపర్ లీక్‌లు జరిగాయని రాహుల్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో జరిగిన లీక్‌ల గురించి ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. విద్యార్థుల సమస్యలను రాజకీయ లబ్ధి కోసం ఉపయోగించుకోవడం సరైన విధానం కాదని ఆయన విమర్శించారు.

### ఎంపిక ధోరణిపై ప్రశ్నలు

జమ్మూకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్ వంటి కాంగ్రెస్ లేదా మిత్రపక్షాల పాలనలో జరిగిన పేపర్ లీక్ ఘటనలను రాహుల్ గాంధీ ఎందుకు ప్రస్తావించడం లేదని జేపీ నడ్డా ప్రశ్నించారు. ఒకే అంశంపై ఎంపిక చేసుకుని విమర్శలు చేయడం వెనుక రాజకీయ ఉద్దేశాలే కనిపిస్తున్నాయని అన్నారు. విద్యార్థుల సంక్షేమం కంటే రాజకీయ ప్రయోజనాలకే కాంగ్రెస్ ప్రాధాన్యం ఇస్తోందని ఆరోపించారు.

### పార్లమెంట్‌లో చర్చకు సిద్ధం

నీట్ అంశంపై పార్లమెంట్‌లో సమగ్ర చర్చకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని జేపీ నడ్డా ప్రకటించారు. ప్రతిపక్షం కోరినంత సమయం ఇవ్వడానికి కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. పేపర్ లీక్‌లకు కారణాలేమిటి, వాటిని అరికట్టేందుకు కేంద్రం తీసుకున్న చర్యలు ఏమిటి, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలా స్పందించాలి అనే అంశాలపై లోతైన చర్చ జరగాలని సూచించారు. విద్యార్థులకు అన్యాయం జరగకుండా శాశ్వత పరిష్కారం కనుగొనడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు.

### రాహుల్ ఐదు డిమాండ్లు

ఇక రాహుల్ గాంధీ మాత్రం కేంద్రంపై తన విమర్శలను మరింత తీవ్రతరం చేశారు. దేశ విద్యా వ్యవస్థ పూర్తిగా దెబ్బతిందని ఆరోపించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజీనామా, విద్యార్థులపై నమోదైన కేసుల ఉపసంహరణ, లాఠీచార్జ్ చేసిన పోలీసులపై చర్యలు, ప్రధాన మంత్రి క్షమాపణ చెప్పడం, విద్యా సంస్కరణలపై పార్లమెంట్‌లో చర్చ నిర్వహించడం వంటి ఐదు ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం ముందుంచారు.

### రాజకీయ వేడి కొనసాగుతోంది

నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారం దేశ రాజకీయాల్లో వేడిని మరింత పెంచుతోంది. ఒకవైపు ప్రతిపక్షం కేంద్రాన్ని నిలదీస్తుండగా, మరోవైపు కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్షాల వైఖరినే ప్రశ్నిస్తోంది. ఇదే సమయంలో విద్యార్థుల నిరసనలపై పోలీసుల వ్యవహారానికి సంబంధించి దాఖలైన పిటిషన్లపై ఢిల్లీ హైకోర్టు కేంద్ర ప్రభుత్వం, ఢిల్లీ పోలీసులకు నోటీసులు జారీ చేసింది. సీసీటీవీ దృశ్యాలు సహా అన్ని ఆధారాలను భద్రపరచాలని ఆదేశించింది. దీంతో నీట్ వివాదం రాజకీయంగా, న్యాయపరంగా మరింత ప్రాధాన్యం సంతరించుకుంది.

# నీట్ రద్దే లక్ష్యం

- రాహుల్‌కు విజయ్ సంఘీభావం
- నిరసనకు తమిళనాడు సీఎం మద్దతు



తమిళనాడు ముఖ్యమంత్రి, టీవీకే వ్యవస్థాపకుడు విజయ్ నీట్ ప్రశ్నపత్రం లీక్ వివాదంపై స్పష్టమైన వైఖరి ప్రకటించారు. ఢిల్లీలో నిరసన చేపట్టిన లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి బహిరంగ మద్దతు తెలిపారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీని పోలీసులు అదుపులోకి తీసుకోవడాన్ని ప్రజాస్వామ్యానికి విరుద్ధమైన చర్యగా అభివర్ణించారు. విద్యార్థుల తరఫున గొంతెత్తిన ప్రతిపక్ష నాయకులపై ఇటువంటి చర్యలు ఖండించాల్సిందేనని వ్యాఖ్యానించారు.

### నీట్ రద్దే పరిష్కారం

నీట్ పరీక్ష వ్యవస్థను పూర్తిగా రద్దు చేయాలన్నదే తమ పార్టీ వైఖరి అని విజయ్ మరోసారి స్పష్టం చేశారు. ఈ పరీక్ష వల్ల విద్యార్థులతో పాటు వారి కుటుంబాలు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. ఓట్ల కోసం తప్పుడు హామీలు ఇచ్చే రాజకీయాలు తమ పార్టీ చేయదని తెలిపారు. నీట్ సమస్యకు తాత్కాలిక పరిష్కారాలు కాదు, శాశ్వత మార్గమే అవసరమని అభిప్రాయపడ్డారు.

### రాష్ట్రాలకు అధికారం ఇవ్వాలి

నీట్ రద్దు కావాలంటే విద్యను రాష్ట్రాల జాబితాలోకి తీసుకురావాలని విజయ్ డిమాండ్ చేశారు. అది వెంటనే సాధ్యం కాకపోతే ప్రత్యేక ఉమ్మడి జాబితా ఏర్పాటు చేసి విద్య, వైద్య విద్యపై రాష్ట్ర ప్రభుత్వాలకు పూర్తి అధికారాలు కల్పించాలని సూచించారు. రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా విద్యా విధానాలు రూపొందించే అవకాశం కల్పించడమే సరైన పరిష్కారమని చెప్పారు. తమిళనాడు ప్రజల మనోభావాలను కేంద్ర ప్రభుత్వం గౌరవించాలని కోరారు.

### రాహుల్ డిమాండ్లకు బలం

నీట్ లీక్ వ్యవహారంపై రాహుల్ గాంధీ చేసిన ఆందోళనకు విజయ్ మద్దతు ప్రకటించడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా, విద్యార్థులపై నమోదైన కేసుల ఉపసంహరణ, లాఠీచార్జ్ చేసిన పోలీసులపై చర్యలు, ప్రధానమంత్రి క్షమాపణ, పార్లమెంట్‌లో నీట్ అంశంపై చర్చ వంటి డిమాండ్లను రాహుల్ ఇప్పటికే కేంద్రం ముందుంచారు. దేశ విద్యా వ్యవస్థ తీవ్ర సంక్షోభంలో ఉందని కూడా ఆరోపించారు.

### వేడెక్కుతున్న రాజకీయాలు

నీట్ ప్రశ్నపత్రం లీక్ వివాదం జాతీయ రాజకీయాల్లో మరింత చర్చకు దారి తీస్తోంది. ఒకవైపు ప్రతిపక్షాలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతుండగా, మరోవైపు రాష్ట్రాల హక్కుల అంశాన్ని కూడా ముందుకు తెస్తున్నాయి. విజయ్ చేసిన తాజా వ్యాఖ్యలు తమిళనాడులో నీట్ వ్యతిరేక ఉద్యమానికి మరోసారి బలం చేకూర్చాయి. నీట్ పరీక్షల భవిష్యత్తు, విద్యా విధానంపై రాష్ట్రాలకు అధికారాల అంశం రాబోయే రోజుల్లో మరింత రాజకీయ చర్చకు కేంద్రబిందువయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# అనపర్తిలో పింగళి వెంకయ్యకు నివాళి

- ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి
- జాతీయ జెండా ఆమోద దినోత్సవం



జాతీయ జెండా ఆమోద దినోత్సవం సందర్భంగా అనపర్తి మండలం రామవరంలో భారత జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొని పింగళి వెంకయ్య దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. జాతీయ పతాకం ప్రతి భారతీయుడి గర్వానికి ప్రతీక అని, దాని వెనుక ఉన్న మహనీయుల త్యాగాలను ప్రతి తరం గుర్తుంచుకోవాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం కూటమి నాయకులతో కలిసి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గానికి చెందిన కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభాత
కిరణమ్
సత్యానికి వారధి

4
GENERAL NEWS
గురువారం 23 జులై 2026
www.prabhathakiranam.com

# గోదావరిలో వారాహిమాత దీక్షల సందడి

## ఆషాఢంలో భక్తుల విశేష భక్తి

గోదావరి జిల్లాల్లో ఆషాఢ మాసం సందర్భంగా వారాహిమాత దీక్షలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో పెద్ద సంఖ్యలో భక్తులు వారాహిమాత మాలలు ధరించి దీక్షలు చేపడుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వారాహిమాత ఆలయాలు ప్రాచుర్యం పొందుతున్నాయి. కాకినాడ జిల్లాలోని కొవ్వూరు, పెదపూడి మండలం గొల్లల మామిడాడ, బలభద్రపురం తదితర ప్రాంతాల్లోని ఆలయాలకు భక్తులు భారీగా తరలివస్తున్నారు. ఆషాఢ మాసంలో చేపట్టే ఈ దీక్షలను అత్యంత పవిత్రంగా భావిస్తారు. భక్తులు 9, 11 లేదా 48 రోజుల పాటు నియమనిష్ఠలతో దీక్షలు నిర్వహించి అమ్మవారిని ఆరాధిస్తారు. కోరిన కోరికలు నెరవేరుతాయని విశ్వసిస్తూ ప్రత్యేక పూజలు, నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా శ్రీ వారాహి దుర్గా ద్వీశక్తి పీఠంలో గుప్త నవరాత్రి మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. అమ్మవారిని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, పెదపూడి మండలం కూటమి నాయకులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులతో ఆలయాలు కిటకిటలాడుతున్నాయి.



# రోడ్డు ప్రమాదం..రాజకీయ కక్షసాధింపునకు ఆయుధమా?

### అప్పలరాజు అరెస్టుపై వైసీపీ అధినేత జగన్ తీవ్ర విమర్శలు

వైసీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు, ఆయన కుమారుడి అరెస్టులపై ఎక్స్ వేదికగా తీవ్రంగా స్పందించారు. ఒక రోడ్డు ప్రమాదాన్ని రాజకీయ కక్షసాధింపునకు ఉపయోగిస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రమాదానికి సంబంధించిన సెక్షన్లు కాకుండా హత్య కేసు నమోదు చేసి, 18 ఏళ్ల యువకుడిని రిమాండ్‌కు పంపడం, అనంతరం మాజీ మంత్రి అప్పలరాజును కూడా అరెస్టు చేయడం ప్రభుత్వ దురుద్దేశాన్ని చూపుతోందని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించినందుకే అప్పలరాజును లక్ష్యంగా చేసుకున్నారని జగన్ అన్నారు. ఇదే చట్టం టీడీపీ నేతలు, వారి కుటుంబ సభ్యులపై కూడా సమానంగా అమలు చేస్తారా అని ప్రశ్నించారు. ఒక ప్రమాదాన్ని హత్యగా ఎలా పరిగణిస్తారని, కుమారుడి ఘటనకు తండ్రిని బాధ్యుడిని చేయడం



అన్యాయమని పేర్కొన్నారు. సామాన్య మత్స్యకార కుటుంబం నుంచి ఎదిగి వైద్యుడిగా, ప్రజాప్రతినిధిగా సేవలందించిన అప్పలరాజును తప్పుడు కేసుల్లో ఇరికిస్తున్నారని జగన్ ఆరోపించారు. అక్రమ అరెస్టులతో వైసీపీని భయపెట్టలేరని, ప్రజల కోసం పోరాడే ప్రతి నాయకుడికి పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. అధికారం శాశ్వతం కాదని, అధికార దుర్వినియోగానికి ప్రజలే తగిన తీర్పు ఇస్తారని హెచ్చరించారు.





# ఉత్తరాంధ్రకు కొత్త దిశ

# మోదీకి చంద్రబాబు ఆహ్వానం

### భోగాపురం గర్జనకు మోదీ రాక

### ఆగస్టు 1న ఎయిర్‌పోర్ట్ ప్రారంభం

ఉత్తరాంధ్ర అభివృద్ధికి కీలకంగా భావిస్తున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆహ్వానించారు. బుధవారం న్యూఢిల్లీలో ప్రధాని మోదీని కలిసిన చంద్రబాబు, ఆగస్టు 1న జరిగే ప్రారంభ కార్యక్రమానికి వ్యక్తిగతంగా ఆహ్వాన పత్రం అందించారు. స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పేరుతో నిర్మించిన ఈ గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం రాష్ట్రానికి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుగా నిలవనుందని తెలిపారు.

**అల్లూరి పేరుకు గౌరవం**

విమానాశ్రయానికి అల్లూరి సీతారామరాజు పేరు పెట్టడం ద్వారా ఆయన త్యాగం, ధైర్యం, దేశభక్తికి నిజమైన నివాళి అర్పిస్తున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో అల్లూరి చూపిన స్ఫూర్తి భావితరాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని చెప్పారు. ఈ విమానాశ్రయం పేరు కేవలం ఒక గుర్తింపు మాత్రమే కాదు, ఉత్తరాంధ్ర గర్వానికి ప్రతీకగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.

వివరాలు 5లో..

# మోదీ పర్యటనపై ఫుల్ ఫోకస్

» భోగాపురానికి భారీ ఏర్పాట్లు

» నలుగురు ఐఏఎస్‌లకు బాధ్యతలు

ప్రధాని నరేంద్ర మోదీ ఆగస్టు 1న ఆంధ్రప్రదేశ్‌కు రానున్నారు. ఆయన చేతుల మీదుగా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లను వేగవంతం చేసింది. విమానాశ్రయం పరిసరాల్లో పారిశుద్ధ్యం, ప్రజా సౌకర్యాలు, మౌలిక వసతుల పర్యవేక్షణ కోసం నలుగురు ఐఏఎస్ అధికారులకు ప్రత్యేక బాధ్యతలు అప్పగించింది. జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, రాజమండ్రి మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా, విజయవాడ మున్సిపల్ కమిషనర్ హెచ్.ఎం. ధ్యాన చంద్ర, గుంటూరు మున్సిపల్ కమిషనర్ మయూర్ అశోక్ ఈ పనులను నేరుగా పర్యవేక్షించనున్నారు. వీరికి సహాయంగా వివిధ కార్పొరేషన్ల నుంచి 26 మంది నాన్‌కేడర్ అధికారులను కూడా ప్రభుత్వం నియమించింది. నియామకమైన అధికారులు వెంటనే విజయనగరం జిల్లా కలెక్టర్‌కు నివేదించాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ప్రధాని పర్యటనలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా ప్రతి ఏర్పాటును క్షుణ్ణంగా పరిశీలిస్తూ యంత్రాంగం పనిచేస్తోంది. భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవాన్ని చారిత్రాత్మకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని శాఖలను సమన్వయం చేస్తోంది.




# చుక్కలనంటిన మొబైల్..

# రేటు వింటే గుండె గుభేల్

- ఫోన్ మార్కెట్‌లో కార్పొరేట్ దోపిడీ
- సెల్‌ఫోన్ ధరల షాక్.. జేబులకు చిల్లు
- ఆకాశమే హద్దుగా సెల్‌ఫోన్ ధరలు
- ఫోన్ ధరల వెనుక అసలు మర్మం
- ఫోన్ ధరల మోత.. సామాన్యుడికి వాత

ఒకప్పుడు ఇంట్లో కొత్త ఫోన్ కొంటే అది పండగలా ఉండేది. ఇప్పుడు కొత్త ఫోన్ కొనాలంటే కుటుంబ బడ్జెట్ ముందు కూర్చొని లెక్కలు వేసే పరిస్థితి వచ్చింది. షాపులో మెరిసే డిస్‌ప్లేలు, భారీ పోస్టర్లు, "ఏఐ", "అల్ట్రా", "ప్రీమియం" అనే ఆకర్షణీయమైన మాటలు కళ్లను కట్టిపడేస్తాయి. కానీ బిల్లు చేతిలో పడిన క్షణంలోనే నిజం అర్థమవుతుంది. నెల జీతం పెరగలేదు. ఖర్చులు తగ్గలేదు. కానీ సెల్‌ఫోన్ ధర మాత్రం నిశ్శబ్దంగా ఆకాశాన్ని తాకింది. అవసరాన్ని అలవాటుగా మార్చిన మార్కెట్, అలవాటును బలహీనతగా చూసిన కార్పొరేట్ వ్యూహం ఇప్పుడు సామాన్యుడి జేబుపై యుద్ధం ప్రకటించింది. చిప్‌ల కొరత, కృత్రిమ మేధస్సు, తయారీ వ్యయం అంటూ వినిపించే కారణాలు ఒకవైపు ఉంటే, కొత్త మోడళ్ల మాయాజాలం మరోవైపు పరుగులు పెడుతోంది. చివరకు ఫోన్ కొనేది వినియోగదారుడే... ధర నిర్ణయించేది కంపెనీయే... లాభం అందుకునేది కూడా కార్పొరేట్ దిగ్గజాలే. ఇక ప్రశ్న ఒక్కటే... స్మార్ట్‌ఫోన్ నిజంగా మన జీవితాన్ని సులభం చేస్తోందా? లేక మన జేబును నెమ్మదిగా ఖాళీ చేస్తోందా?

# చంద్రబాబు ఢిల్లీ దౌత్యం

## మంత్రులతో వరుస భేటీలు

# బడ్జెట్ కొరత ఉన్నా వెనుకడుగేయలేదు



- మంగళగిరి కోసం చంద్రబాబుతోనూ గొడవపడ్డా
- రెండో రోజు వరసుగా పేదలకు పట్టాల పంపిణీ
- నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యమన్న నారా లోకేశ్

మంగళగిరి అభివృద్ధి విషయంలో అవసరమైతే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో కూడా గొడవ పెట్టుకున్నానని మంత్రి నారా లోకేశ్ అన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గంలో 'మన ఇల్లు.. మన లోకేశ్' కార్యక్రమంలో భాగంగా రెండో రోజు పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. రాష్ట్రానికి బడ్జెట్ కొరత ఉన్నా మంగళగిరి అభివృద్ధి ఎక్కడా ఆగలేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిధులు అందుబాటులో లేకపోయినా సీఎస్ఆర్ నిధులు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నామని తెలిపారు. (5లో..)


జత్వాని కేసు ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో కొత్త మలుపు తిరిగింది. ఒకవైపు సీఐడీ ఛార్జ్‌షీట్‌లో నమోదైన ఆరోపణలను చూపిస్తూ వైఎస్సార్‌సీపీ కూటమి ప్రభుత్వాన్ని నిలదీస్తోంది. మరోవైపు అదే ఛార్జ్‌షీట్‌ను పూర్తిగా తిరస్కరిస్తూ తాను నిర్దోషినని కాదంబరి జత్వాని బహిరంగంగా ప్రకటించారు. తన వాదనను దర్యాప్తులో పరిగణనలోకి తీసుకోలేదని ఆమె ఆరోపిస్తుండగా, సత్యం చివరికి గెలుస్తుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి అంబటి రాంబాబు సీఐడీ ఛార్జ్‌షీట్‌ను ప్రస్తావిస్తూ చంద్రబాబు ప్రభుత్వం, పోలీసు వ్యవస్థ తీరుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. చట్టబద్ధంగా విధులు నిర్వర్తించిన అధికారులను వేధించారని ఆరోపిస్తూ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మరోవైపు జత్వాని మాత్రం కోర్టులోనే నిజం తేలుతుందని, తనపై వచ్చిన ప్రతి ఆరోపణకు సమాధానం దొరుకుతుందని చెబుతున్నారు. ఒకే కేసులో రాజకీయ ఆరోపణలు, వ్యక్తిగత వాదనలు, దర్యాప్తు సంస్థ నివేదికలు పరస్పరం ఢీకొంటున్న వేళ... తుది నిజం ఏదన్నది ఇప్పుడు న్యాయస్థానం తీర్పుపైనే ఆధారపడి ఉంది.

## ఆరోపణలు నిజం కాదు

### నేను నిర్దోషిని... చట్టంపై నమ్మకం ఉంది

### సీఐడీ ఛార్జ్‌షీట్‌ను తిరస్కరించిన జత్వాని

ఆంధ్రప్రదేశ్ సీఐడీ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌లోని ఆరోపణలను ముంబైకి చెందిన మోడల్, నటి కాదంబరి జత్వాని తీవ్రంగా ఖండించారు. తనపై చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమని పేర్కొన్నారు. ఈ మేరకు బహిరంగ లేఖ విడుదల చేసిన ఆమె, దర్యాప్తు సమయంలో తన వాదనకు తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని ఆరోపించారు. వాస్తవాలు



చివరకు వెలుగులోకి వస్తాయని, నిజం తప్పకుండా గెలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

## సీఐడీ ఛార్జ్‌షీట్ ప్రస్తావన

- క్షమాపణ చెప్పాలని డిమాండ్
- కూటమిపై అంబటి విమర్శల దాడి

జత్వాని కేసులో సీఐడీ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్ కూటమి ప్రభుత్వ వైఖరిని ప్రశ్నించేలా ఉందని వైఎస్సార్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన, నటి జత్వాని వ్యవహారాన్ని రాజకీయ కక్ష సాధింపుగా




ఉపయోగించుకున్నారని విమర్శించారు. గతంలో చేసిన ఆరోపణలకు ఇప్పుడు సీఐడీ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్ విరుద్ధంగా ఉందని పేర్కొన్నారు.

5లో..



# విద్యార్థుల పేరుతో రాజకీయాలా?

**• పేపర్ లీక్‌లపై రాహుల్‌కు నడ్డా కౌంటర్**

నీట్ ప్రశ్నపత్రం లీక్ వివాదంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలకు కేంద్ర ప్రభుత్వం గట్టిగా ప్రతిస్పందించింది. కేంద్ర మంత్రి జేపీ నడ్డా రాహుల్ గాంధీపై తీవ్ర విమర్శలు చేశారు. బీజేపీ పాలనలో పదేళ్లలో 152 పేపర్ లీక్‌లు జరిగాయని రాహుల్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో జరిగిన లీక్‌ల గురించి ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. విద్యార్థుల సమస్యలను రాజకీయ లబ్ధి కోసం ఉపయోగించుకోవడం సరైన విధానం కాదని ఆయన విమర్శించారు. (వివరాలు 3లో..)




# ఐదేళ్లలో మూడు సార్లు

### నీట్ లీక్‌లపై అన్నామలై ప్రశ్నల వర్షం

### నీట్‌కు మద్దతే సరే.. జవాబుదారీతనం ఏది?

# నీట్ దుమారం..

# స్తంభించిన పార్లమెంట్

**చర్చ కాదు.. మంత్రి రాజీనామా చేయాలి • నీట్‌పై ఉభయ సభల్లో విపక్షాల దూకుడు**



నీట్ ప్రశ్నపత్రం లీక్ వివాదం పార్లమెంట్ ఉభయ సభలను మరోసారి స్తంభింపజేసింది. ప్రతిపక్ష సభ్యుల నిరసనలతో లోక్‌సభ, రాజ్యసభ బుధవారం పలుమార్లు వాయిదా పడ్డాయి. జంతర్ మంతర్ వద్ద జరిగిన నిరసనలపై పోలీసుల చర్యలను కూడా ప్రతిపక్షం తీవ్రంగా వ్యతిరేకించింది. కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీలు నల్ల దుస్తులు ధరించి సభకు హాజరై నిరసన వ్యక్తం చేశారు. దీంతో సభలో నినాదాలు, ఆందోళనల మధ్య సాధారణ కార్యక్రమాలు కొనసాగలేకపోయాయి. (3లో..)



# నీట్ రద్దే లక్ష్యం

### రాహుల్‌కు విజయ్ సంఘీభావం

### నిరసనకు తమిళనాడు సీఎం మద్దతు

తమిళనాడు ముఖ్యమంత్రి, టీవీకే వ్యవస్థాపకుడు విజయ్ నీట్ ప్రశ్నపత్రం లీక్ వివాదంపై స్పష్టమైన వైఖరి ప్రకటించారు. ఢిల్లీలో నిరసన చేపట్టిన లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి బహిరంగ మద్దతు తెలిపారు. (3లో..)

# విజయవాడలో నీట్ నిరసనల వేడి

### బీజేపీ-కాంగ్రెస్ నేతల బాహా బాహీ

### కమలం ఆంధ్రరత్న భవన్ ముట్టడి

### కాంగ్రెస్ అడ్డుకోవడంతో ఉద్రిక్తత

నీట్ ప్రశ్నపత్రం లీక్ వివాదం ఆంధ్రప్రదేశ్‌లోనూ రాజకీయ ఉద్రిక్తతలకు దారి తీసింది. విజయవాడలో బీజేపీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం ఆంధ్రరత్న భవన్ వైపు భారీ ర్యాలీ నిర్వహించారు. (వివరాలు 5లో..)






# పొగాకు రైతుల వద్దకే వస్తా

### 10 రోజుల్లో పశ్చిమ గోదావరి జిల్లాకు

### ధరల సంక్షోభం వేళ అండగా ఉంటా

### పొగాకు రైతులతో భేటీలో వైఎస్ జగన్

పొగాకు రైతులు ఎదుర్కొంటున్న ధరల సంక్షోభాన్ని స్వయంగా తెలుసుకునేందుకు మరో పది రోజుల్లో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో పర్యటిస్తానని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నెల్లూరు, ప్రకాశం, ఏలూరు, తూర్పు గోదావరి జిల్లాలకు చెందిన పొగాకు రైతులతో సమావేశమైన జగన్ వారి సమస్యలు తెలుసుకున్నారు. (వివరాలు 5లో..)




# హిట్ అండ్ రన్ కేసు

- మాజీ మంత్రికి పోలీసు షాక్ • అప్పలరాజు అరెస్ట్
- దర్యాప్తు మళ్లించారనే ఆరోపణ

# ఉత్తరాంధ్రకు కొత్త దిశ




- మోదీకి చంద్రబాబు ఆహ్వానం
- భోగాపురం గర్జనకు మోదీ రాక
- ఆగస్టు 1న ఎయిర్‌పోర్ట్ ప్రారంభం

ఉత్తరాంధ్ర అభివృద్ధికి కీలకంగా భావిస్తున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆహ్వానించారు. బుధవారం న్యూఢిల్లీలో ప్రధాని మోదీని కలిసిన చంద్రబాబు, ఆగస్టు 1న జరిగే ప్రారంభ కార్యక్రమానికి వ్యక్తిగతంగా ఆహ్వాన పత్రం అందించారు. స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పేరుతో నిర్మించిన ఈ గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం రాష్ట్రానికి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుగా నిలవనుందని తెలిపారు.

### అల్లూరి పేరుకు గౌరవం

విమానాశ్రయానికి అల్లూరి సీతారామరాజు పేరు పెట్టడం ద్వారా ఆయన త్యాగం, ధైర్యం, దేశభక్తికి నిజమైన నివాళి అర్పిస్తున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో అల్లూరి చూపిన స్ఫూర్తి భావితరాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని చెప్పారు. ఈ విమానాశ్రయం పేరు కేవలం ఒక గుర్తింపు మాత్రమే కాదు, ఉత్తరాంధ్ర గర్వానికి ప్రతీకగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.

### ఉత్తరాంధ్రకు అభివృద్ధి ఇంజిన్

భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి ప్రధాన చోదకశక్తిగా మారనుందని ముఖ్యమంత్రి వెల్లడించారు. విమాన రాకపోకలు పెరగడంతో పర్యాటకం, వాణిజ్యం, పెట్టుబడులు, పరిశ్రమలకు కొత్త అవకాశాలు తెరుచుకుంటాయని చెప్పారు. రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో దేశ విదేశాల పెట్టుబడిదారులు ఈ ప్రాంతంపై మరింత ఆసక్తి చూపే అవకాశం ఉందన్నారు. ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థకు ఇది కీలక బలాన్ని అందిస్తుందని వివరించారు.

### లాజిస్టిక్స్ హబ్‌గా ఏపీ

భోగాపురం విమానాశ్రయంతో పాటు ఏవియేషన్ యూనివర్సిటీ, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, ఏవియేషన్ హబ్, ఎడ్యు సిటీ ఏర్పాటుతో ఆంధ్రప్రదేశ్ దేశంలో ప్రముఖ లాజిస్టిక్స్ కేంద్రంగా ఎదుగుతుందని చంద్రబాబు పేర్కొన్నారు. భవిష్యత్తులో ఏర్పడనున్న ఏఐ డేటా సెంటర్లు, అరుదైన ఖనిజాల ఆధారిత పరిశ్రమలకు ఈ ప్రాజెక్టు బలమైన మద్దతుగా నిలుస్తుందని చెప్పారు. ఉపాధి అవకాశాలు భారీగా పెరిగి యువతకు కొత్త మార్గాలు తెరుచుకుంటాయని వివరించారు.

### భారీగా ప్రారంభోత్సవ వేడుకలు

ఆగస్టు 1న జరిగే ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఉత్తరాంధ్ర జిల్లాల అధికారులు, ప్రజాప్రతినిధులకు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. విమానాశ్రయం కోసం భూములు ఇచ్చిన రైతులకు ప్రత్యేకంగా ఉచిత విమాన ప్రయాణం కల్పించనున్నట్లు ప్రకటించారు. అరకు కాఫీ, ఉత్తరాంధ్ర సంస్కృతి, జానపద కళారూపాలను దేశానికి పరిచయం చేసేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యంతో ఈ వేడుకను చారిత్రాత్మకంగా నిర్వహించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాట్లు వేగవంతం చేసింది. భోగాపురం విమానాశ్రయం ప్రారంభంతో ఉత్తరాంధ్ర అభివృద్ధి ప్రయాణం కొత్త మలుపు తిరుగుతుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

# చంద్రబాబు ఢిల్లీ దౌత్యం

### మంత్రులతో వరుస భేటీలు

ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర మంత్రులతో వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో భేటీ అనంతరం కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను కలిశారు. ఈ సమావేశంలో గోదావరి-కావేరీ నదుల అనుసంధానం ప్రధాన అంశంగా చర్చకు వచ్చింది. రాష్ట్రాల మధ్య సమన్వయం పెంచి ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరాన్ని చంద్రబాబు వివరించినట్లు సమాచారం. గోదావరి-కావేరీ అనుసంధాన ప్రాజెక్టు వేగవంతం కావాలంటే భాగస్వామ్య రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని చంద్రబాబు కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌ను కోరారు. నదీ జలాల సమర్థ వినియోగం, సాగునీటి అవసరాలు, భవిష్యత్ నీటి భద్రతపై విస్తృతంగా చర్చించారు. సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపైనా సమీక్ష జరిగింది.

### మెట్రో ప్రాజెక్టులకు కేంద్ర సహకారం

కేంద్ర గృహనిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో జరిగిన సమావేశంలో విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్టు ప్రధానంగా ప్రస్తావనకు వచ్చింది. రాష్ట్రంలో అమలు కానున్న పలు మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల పురోగతి, కేంద్రం నుంచి అవసరమైన సహకారం, నిధుల అంశాలపై ఇరువురు సుదీర్ఘంగా చర్చించారు. అభివృద్ధి పనులు వేగంగా పూర్తి కావడానికి కేంద్రం సహకారం కొనసాగాలని కోరినట్లు తెలిసింది.

### పెట్టుబడులపై ప్రత్యేక దృష్టి

కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో జరిగిన సమావేశంలో పారిశ్రామికాభివృద్ధి, కొత్త పెట్టుబడుల ఆకర్షణపై ప్రధానంగా చర్చ జరిగింది. మత్స్యకారుల సంక్షేమం, మత్స్య పరిశ్రమ విస్తరణ, ఉపాధి అవకాశాల పెంపు, నూతన రంగాల్లో పరిశ్రమల కు అవసరమైన చర్యలపై అభిప్రాయాలు పంచుకున్నారు. రాష్ట్రాన్ని పెట్టుబడులకు అనుకూల గమ్యస్థానంగా తీర్చిదిద్దే అంశంపై ప్రత్యేకంగా చర్చించినట్లు సమాచారం.

# ఐదేళ్లలో మూడు సార్లు



### నీట్ లీక్‌లపై అన్నామలై ప్రశ్నల వర్షం
### నీట్‌కు మద్దతే సరే.. జవాబుదారీతనం ఏది?

బీజేపీ మాజీ నేత, మాజీ ఐపీఎస్ అధికారి కె. అన్నామలై నీట్ ప్రశ్నపత్రం లీక్ వివాదంపై కీలక వ్యాఖ్యలు చేశారు. తాను ఇప్పటికీ నీట్ పరీక్షకు మద్దతు ఇస్తానని స్పష్టం చేసిన ఆయన, వరుస ప్రశ్నపత్రం లీక్‌లపై మాత్రం తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో నీట్ యూజీ ప్రశ్నపత్రం మూడుసార్లు లీక్ అయినా బాధ్యులపై స్పష్టమైన జవాబుదారీతనం కనిపించలేదని విమర్శించారు. అదే విద్యార్థుల్లో తీవ్ర అసంతృప్తికి కారణమైందని అభిప్రాయపడ్డారు.

### విద్యార్థుల ఆవేదన సహజం

నీట్ దేశవ్యాప్తంగా ఒకే విధమైన ఎంపిక విధానాన్ని తీసుకొచ్చిందని, పేద విద్యార్థులకు వైద్య విద్యలో అవకాశాలు కల్పించిందని అన్నామలై పేర్కొన్నారు. అయితే పరీక్ష నిర్వహణలో వరుస వైఫల్యాలు విద్యార్థుల నమ్మకాన్ని దెబ్బతీశాయని అన్నారు. ప్రశ్నపత్రం లీక్ కావడంతో మళ్లీ పరీక్షలు రాయాల్సి రావడం విద్యార్థులపై తీవ్ర మానసిక ఒత్తిడిని పెంచిందని చెప్పారు. అందుకే వారు వీధుల్లోకి వచ్చి నిరసనలు చేపట్టడం సహజమేనని వ్యాఖ్యానించారు.

### ప్రభుత్వాన్ని నిలదీసిన అన్నామలై

విద్యార్థులతో చర్చలు ప్రారంభించడానికి కేంద్ర ప్రభుత్వం ఎందుకు ఇంత ఆలస్యం చేసిందని అన్నామలై ప్రశ్నించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారే వరకు ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని నిలదీశారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికీ ఉంటుందని స్పష్టం చేశారు. విద్యార్థుల సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించే ప్రయత్నం జరిగి ఉంటే పరిస్థితి ఇంత దూరం వెళ్లేదే కాదని అభిప్రాయపడ్డారు.

### ఉద్యమాలపై హెచ్చరిక

దీర్ఘకాలం కొనసాగే నిరసనల్లో స్వార్థ ప్రయోజనాలు కలిగిన వ్యక్తులు చొరబడే అవకాశం ఉంటుందని అన్నామలై హెచ్చరించారు. విద్యార్థుల అసలు లక్ష్యాన్ని పక్కదారి పట్టించే ప్రయత్నాలను అప్రమత్తంగా అడ్డుకోవాలని సూచించారు. ఉద్యమాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించుకునే ప్రయత్నాలకు అవకాశం ఇవ్వొద్దని పిలుపునిచ్చారు. విద్యార్థి నాయకత్వం తన అసలు డిమాండ్లపైనే దృష్టి పెట్టాలని అన్నారు.

### పారదర్శకతే పరిష్కారం

విద్యా వ్యవస్థపై విద్యార్థులకు నమ్మకం కోల్పోతే దేశ భవిష్యత్తే ప్రమాదంలో పడుతుందని అన్నామలై ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తూ విద్యార్థులతో అర్థవంతమైన చర్చలు జరపాలని కోరారు. ప్రశ్నపత్రం లీక్‌లపై బాధ్యులను గుర్తించి వేగంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల విశ్వాసాన్ని తిరిగి పొందడమే ప్రస్తుతం ప్రభుత్వానికి అత్యంత ముఖ్యమైన బాధ్యత అని స్పష్టం చేశారు.

# హిట్ అండ్ రన్ కేసు



- మాజీ మంత్రికి పోలీసు షాక్
- అప్పలరాజు అరెస్ట్
- దర్యాప్తు మళ్లించారనే ఆరోపణ

వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజును శ్రీకాకుళం జిల్లా పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. హిట్ అండ్ రన్ కేసు దర్యాప్తును తప్పుదోవ పట్టించడం, ఆధారాలతో చెలగాటం ఆడినట్లు నమోదైన ఆరోపణల నేపథ్యంలో కాశీబుగ్గలోని ఆయన నివాసానికి వెళ్లిన పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్‌కు తరలించి వాంగ్మూలం నమోదు చేశారు. వైద్య పరీక్షల కోసం ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లిన తర్వాత కోర్టులో హాజరుపరచనున్నట్లు పోలీసులు తెలిపారు.

### కుమారుడిపై కేసు

ఈ నెల 10న అప్పలరాజు కుమారుడు ఆరవ్ వర్మ మోటార్‌సైకిల్‌పై వెళ్తూ గొర్రెల కాపరి దానయ్యను ఢీకొట్టి అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో దానయ్య మృతి చెందారు. ప్రమాదం జరిగిన తర్వాత అసలు నిందితుడి స్థానంలో మరో వ్యక్తి సిద్ధార్థను పోలీసుల ఎదుట లొంగిపోయేలా చేశారని ఆరోపణలు ఉన్నాయి. అయితే సీసీటీవీ దృశ్యాలను పరిశీలించిన పోలీసులు ప్రమాద సమయంలో వాహనం నడిపింది ఆరవ్ వర్మేనని గుర్తించారు.

### ఆధారాలతో చెలగాటం ఆరోపణ

సీసీటీవీ ఆధారాల తర్వాత ఆరవ్ వర్మ పోలీసుల ఎదుట లొంగిపోయి న్యాయస్థానం ఆదేశాల మేరకు రిమాండ్‌కు వెళ్లారు. ఈ వ్యవహారంలో దర్యాప్తును తప్పుదోవ పట్టించడం, ఆధారాలను ప్రభావితం చేయడం, బాధిత కుటుంబంపై కేసు ఉపసంహరించుకోవాలని ఒత్తిడి తీసుకురావడం వంటి ఆరోపణలపై మాజీ మంత్రి అప్పలరాజుపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. అదే కేసులో ఇప్పుడు ఆయనను అరెస్ట్ చేశారు.

### ఇంటివద్ద ఉద్రిక్తత

అప్పలరాజు అరెస్ట్ విషయం తెలిసిన వెంటనే ఆయన అనుచరులు పెద్ద సంఖ్యలో నివాసానికి చేరుకున్నారు. దీంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు భద్రతను పెంచి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. వైద్య పరీక్షల అనంతరం మాజీ మంత్రిని కోర్టులో హాజరుపరచనున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటన శ్రీకాకుళం జిల్లా రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# బడ్జెట్ కొరత ఉన్నా వెనకడుగేయలేదు

- మంగళగిరి కోసం చంద్రబాబుతోనూ గొడవపడ్డా
- రెండో రోజు వరసుగా పేదలకు పట్టాల పంపిణీ
- నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యమన్న నారా లోకేశ్



మంగళగిరి అభివృద్ధి విషయంలో అవసరమైతే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో కూడా గొడవ పెట్టుకున్నానని మంత్రి నారా లోకేశ్ అన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గంలో 'మన ఇల్లు.. మన లోకేశ్' కార్యక్రమంలో భాగంగా రెండో రోజు పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. రాష్ట్రానికి బడ్జెట్ కొరత ఉన్నా మంగళగిరి అభివృద్ధి ఎక్కడా ఆగలేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిధులు అందుబాటులో లేకపోయినా సీఎస్ఆర్ నిధులు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నామని తెలిపారు.

### 3 వేల మందికి ఇళ్ల పట్టాలు

రెండు రోజుల కార్యక్రమంలో మొత్తం మూడు వేల మంది అర్హులకు ఇళ్ల పట్టాలు అందజేసినట్లు లోకేశ్ వెల్లడించారు. దశాబ్దాలుగా కొండవాలు ప్రాంతాలు, అటవీ భూములు, దేవాలయ భూముల్లో నివసిస్తున్న పేద కుటుంబాలకు చట్టబద్ధమైన హక్కులు కల్పిస్తున్నామని చెప్పారు. లబ్ధిదారులకు నూతన వస్త్రాలు, పసుపు, కుంకుమతో గౌరవప్రదంగా పట్టాలు అందజేశారు. ఎలాంటి ఆరోపణలకు తావు లేకుండా పూర్తిగా పారదర్శకంగా పంపిణీ చేపట్టామని వివరించారు.

### రెండేళ్లలోనే మార్పు

ఇళ్ల పట్టాల పంపిణీతో పాటు మంగళగిరిలో భూగర్భ డ్రైనేజీ, వంద పడకల ఆసుపత్రి, తాగునీటి సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం వేగంగా పనిచేస్తోందని లోకేశ్ తెలిపారు. నిడమర్రు పాఠశాల దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకోవడం గర్వకారణమన్నారు. రెండేళ్ల వ్యవధిలో మంగళగిరి రూపురేఖలు మార్చేలా అభివృద్ధి పనులు చేపట్టామని చెప్పారు.

### ప్రజల నమ్మకమే బలం

గతంలో ప్రజలు ఓడించినా అదే తనకు మరింత కసిని పెంచిందని లోకేశ్ పేర్కొన్నారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలోనే సొంత నిధులతో 29 సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి ప్రజల్లో విశ్వాసం పెంచానని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా పనిచేస్తున్నామని చెప్పారు. మంగళగిరిని రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.

# పొగాకు రైతుల వద్దకే వస్తా




- 10 రోజుల్లో పశ్చిమ గోదావరి జిల్లాకు
- ధరల సంక్షోభం వేళ అండగా ఉంటా
- పొగాకు రైతులతో వైఎస్ జగన్ భేటీ

పొగాకు రైతులు ఎదుర్కొంటున్న ధరల సంక్షోభాన్ని స్వయంగా తెలుసుకునేందుకు మరో పది రోజుల్లో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో పర్యటిస్తానని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నెల్లూరు, ప్రకాశం, ఏలూరు, తూర్పు గోదావరి జిల్లాలకు చెందిన పొగాకు రైతులతో సమావేశమైన జగన్ వారి సమస్యలు తెలుసుకున్నారు. గత ఏడాది ప్రకాశం జిల్లాలో రైతులను కలిసినట్లు గుర్తు చేసిన ఆయన, ఈసారి గోపాలపురం లేదా జంగారెడ్డిగూడెంలో పర్యటించి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలిస్తానని చెప్పారు. రైతులకు అండగా నిలవడం తన బాధ్యత అని భరోసా ఇచ్చారు.

### ధర పతనంతో తీవ్ర నష్టాలు

సమావేశంలో రైతులు ప్రస్తుత పరిస్థితిని జగన్ దృష్టికి తీసుకువచ్చారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి పొగాకు ధరలు భారీగా పడిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కిలోకు రూ.265 ప్రకటించినా, చాలా చోట్ల రూ.160 నుంచి రూ.175 మాత్రమే లభిస్తోందని తెలిపారు. సాగు వ్యయం ఎకరానికి రూ.2 లక్షలకు పైగా చేరినా గిట్టుబాటు ధర లేక తీవ్ర నష్టాలు ఎదురవుతున్నాయని వివరించారు. వేలం కేంద్రాల్లో 30 నుంచి 40 శాతం వరకు పొగాకును తిరస్కరిస్తున్నారని చెప్పారు. దీంతో రైతులు సరుకును తిరిగి తీసుకెళ్లాల్సి వస్తోందని వాపోయారు.

### ప్రభుత్వ జోక్యం కోరిన రైతులు

మార్కెట్‌లో వ్యాపారులు సిండికేట్‌గా మారి ధరలను నియంత్రిస్తున్నారని రైతులు ఆరోపించారు. మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించి ప్రభుత్వం నేరుగా కొనుగోళ్లు చేపడితేనే పరిస్థితి మారుతుందని సూచించారు. టుబాకో బోర్డు రైతుల కంటే వ్యాపారుల ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తోందని విమర్శించారు. కేంద్రానికి వేల కోట్ల ఆదాయం వస్తున్నా రైతులకు మాత్రం సరైన ధర దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎరువులు, కూలీల ఖర్చులు పెరిగినా ఆదాయం తగ్గిపోవడంతో అప్పుల ఊబిలో కూరుకుపోతున్నామని చెప్పారు.

### జగన్ హయాంను గుర్తుచేసిన రైతులు

కొవిడ్ సమయంలో జగన్ ప్రభుత్వం మార్కెట్‌లో జోక్యం చేసుకుని మంచి ధర వచ్చేలా చర్యలు తీసుకుందని పలువురు రైతులు గుర్తు చేశారు. ఆ సమయంలో కిలో పొగాకుకు రూ.280 నుంచి రూ.430 వరకు ధర లభించిందని తెలిపారు. ప్రస్తుతం అదే పరిస్థితి కనిపించడం లేదని చెప్పారు. కొనుగోళ్లు నత్తనడకన సాగుతుండటంతో లక్షల కిలోల పొగాకు గోదాముల్లోనే నిలిచిపోయిందని వివరించారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని రైతులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# విజయవాడలో నీట్ నిరసనల వేడి

- బీజేపీ–కాంగ్రెస్ నేతల బాహా బాహీ
- కమలం ఆంధ్రరత్న భవన్ ముట్టడి
- కాంగ్రెస్ అడ్డుకోవడంతో ఉద్రిక్తత



నీట్ ప్రశ్నపత్రం లీక్ వివాదం ఆంధ్రప్రదేశ్‌లోనూ రాజకీయ ఉద్రిక్తతలకు దారి తీసింది. విజయవాడలో బీజేపీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం ఆంధ్రరత్న భవన్ వైపు భారీ ర్యాలీ నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసనలో కార్యకర్తలు రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఢిల్లీలో కాంగ్రెస్ చేపట్టిన ఆందోళనకు నిరసనగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు బీజేపీ ప్రకటించింది.

### బారికేడ్ల వద్ద తోపులాట

కాంగ్రెస్ కార్యాలయానికి చేరుకున్న బీజేపీ కార్యకర్తలను పోలీసులు బారికేడ్ల వద్ద అడ్డుకున్నారు. దీంతో కార్యకర్తలు బారికేడ్లను దాటేందుకు ప్రయత్నించడంతో తోపులాట జరిగింది. కాంగ్రెస్ కార్యాలయం వద్ద ఇప్పటికే ఉన్న పార్టీ కార్యకర్తలు ఎదురుగా నిలవడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. రెండు వర్గాలు పరస్పరం నినాదాలు చేయడంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

### దాడి ఆరోపణలు

ర్యాలీ సమయంలో కాంగ్రెస్ కార్యకర్తలు తమ నాయకులపై దాడి చేశారని బీజేపీ ఆరోపించింది. జిల్లా ఉపాధ్యక్షుడు చైతన్య శర్మ, జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, నాయకుడు పైలా సురేష్ గాయపడ్డారని తెలిపింది. కొందరు ఆయుధాలతో దాడికి పాల్పడ్డారని కూడా ఆరోపించింది. ఈ ఆరోపణలపై కాంగ్రెస్ నుంచి అధికారిక స్పందన భిన్నంగా వచ్చింది.

### షర్మిల ఖండన

కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల బీజేపీ కార్యకర్తల చర్యలను తీవ్రంగా ఖండించారు. యువత భవిష్యత్తు కోసం కాంగ్రెస్ శాంతియుతంగా నిరసన చేపడుతుంటే బీజేపీ భౌతిక దాడులకు దిగిందని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలకు స్థానం లేదని పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

### పోలీసుల జోక్యం

పరిస్థితి అదుపు తప్పకుండా ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసులు, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది భారీగా మోహరించారు. వెంటనే జోక్యం చేసుకుని రెండు వర్గాలను చెదరగొట్టారు. కొందరు బీజేపీ కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. గాయపడిన వారి వివరాలు, కేసుల నమోదు అంశంపై పోలీసులు పూర్తి సమాచారం వెల్లడించలేదు. నీట్ ప్రశ్నపత్రం లీక్ వివాదం దేశవ్యాప్తంగా రాజకీయ పోరుకు దారితీయగా, విజయవాడ ఘటన కూడా అదే ఉద్రిక్తతకు మరో ఉదాహరణగా నిలిచింది.

# జత్వాని కేసు.. సీఐడీ ఛార్జ్‌షీట్ ప్రస్తావన

- క్షమాపణ చెప్పాలని డిమాండ్
- కూటమిపై అంబటి విమర్శల దాడి

జత్వాని కేసులో సీఐడీ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్ కూటమి ప్రభుత్వ వైఖరిని ప్రశ్నించేలా ఉందని వైఎస్సార్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన, నటి జత్వాని వ్యవహారాన్ని రాజకీయ కక్ష సాధింపుగా ఉపయోగించుకున్నారని విమర్శించారు. గతంలో చేసిన ఆరోపణలకు ఇప్పుడు సీఐడీ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్ విరుద్ధంగా ఉందని పేర్కొన్నారు.

### ఐపీఎస్ అధికారులపై చర్యలే లక్ష్యం?

జత్వాని కేసులో చట్ట ప్రకారం విధులు నిర్వహించిన సీనియర్ ఐపీఎస్ అధికారులపై కక్షసాధింపు చర్యలు జరిగాయని అంబటి ఆరోపించారు. ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి, కోర్టు అనుమతితో అరెస్టు చేసిన అధికారులను తర్వాత సస్పెండ్ చేయడం, అరెస్టులకు గురిచేయడం అన్యాయమని అన్నారు. విధి నిర్వహణ చేసిన అధికారుల జీవితాలతో రాజకీయాలు చేయడం సరైంది కాదని వ్యాఖ్యానించారు.




### సీఐడీ నివేదిక ప్రస్తావన

జత్వాని అమాయకురాలు కాదని, డబ్బుల వసూళ్ల ఆరోపణలపై సీఐడీ కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేసిందని అంబటి రాంబాబు పేర్కొన్నారు. అలాంటి పరిస్థితిలో గతంలో చేసిన ప్రచారాలకు ప్రభుత్వం ఏం సమాధానం చెబుతుందని ప్రశ్నించారు. అదే కేసులో ఇప్పుడు వెలుగులోకి వచ్చిన అంశాలు ప్రభుత్వ వైఖరిని బహిర్గతం చేశాయని అన్నారు.

### క్షమాపణ చెప్పాలని డిమాండ్

ఈ వ్యవహారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్, హోంమంత్రి ప్రజలకు, సంబంధిత అధికారులకు క్షమాపణ చెప్పాలని అంబటి రాంబాబు డిమాండ్ చేశారు. పోలీసు వ్యవస్థను రాజకీయ కక్షలకు వేదికగా మార్చడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలే దీనిపై తీర్పు ఇస్తారని హెచ్చరించారు.

# ఆరోపణలు నిజం కాదు

### నేను నిర్దోషిని... చట్టంపై నమ్మకం ఉంది
### సీఐడీ ఛార్జ్‌షీట్‌ను తిరస్కరించిన జత్వాని



ఆంధ్రప్రదేశ్ సీఐడీ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌లోని ఆరోపణలను ముంబైకి చెందిన మోడల్, నటి కాదంబరి జత్వాని తీవ్రంగా ఖండించారు. తనపై చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమని పేర్కొన్నారు. ఈ మేరకు బహిరంగ లేఖ విడుదల చేసిన ఆమె, దర్యాప్తు సమయంలో తన వాదనకు తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని ఆరోపించారు. వాస్తవాలు చివరకు వెలుగులోకి వస్తాయని, నిజం తప్పకుండా గెలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

### కుటుంబం తీవ్ర ఇబ్బందులు

గత రెండున్నరేళ్లుగా తాను, తన కుటుంబం తీవ్ర మానసిక ఒత్తిడి, ఇబ్బందులు ఎదుర్కొన్నామని జత్వాని తెలిపారు. తప్పుడు ఆరోపణల కారణంగానే ఈ పరిస్థితి ఎదురైందని పేర్కొన్నారు. తనపై వచ్చిన ఆరోపణల వల్ల వ్యక్తిగత జీవితం తీవ్రంగా దెబ్బతిన్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయవ్యవస్థపై పూర్తి నమ్మకం ఉందని స్పష్టం చేశారు.

### మీడియా క్షమాపణకు డిమాండ్

తనపై అసత్య కథనాలు ప్రచురించిన మీడియా సంస్థలు నిజాలు బయటపడిన తర్వాత బహిరంగంగా క్షమాపణ చెప్పాలని జత్వాని కోరారు. వాస్తవాలు పూర్తిగా బయటకు వచ్చిన తర్వాత తన పేరు పూర్తిగా నిర్దోషిగా నిలుస్తుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. తొందరపడి తీర్పులు ఇవ్వడం కంటే న్యాయ ప్రక్రియ పూర్తయ్యే వరకు వేచి చూడాలని సూచించారు.

### కోర్టు తీర్పే కీలకం

వ్యాపారవేత్త కుక్కల విద్యాసాగర్‌కు సంబంధించిన కేసులో సీఐడీ ఇటీవల జత్వానిపై ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. అదే నేపథ్యంలో ఆమె తన వివరణను బహిరంగంగా వెల్లడించారు. ప్రస్తుతం ఈ కేసు న్యాయస్థానం పరిశీలనలో ఉంది. ఇరు పక్షాలు చేస్తున్న ఆరోపణలు, వాదనలపై తుది నిర్ణయం కోర్టు విచారణ అనంతరం వెలువడనుంది. అప్పటి వరకు ఈ వ్యవహారంపై చట్టపరమైన ప్రక్రియ కొనసాగనుంది.

# వైభవంగా శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు

- ఎమ్మెల్యే వేగుళ్ల ప్రత్యేక పూజలు



కపిలేశ్వరపురం మండలం అంగర గ్రామంలోని శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయ పండితులు, పాలకమండలి సభ్యులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించారు. ఈ వేడుకలో ఆలయ చైర్మన్ త్రిపురశెట్టి వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.

ఒకప్పుడు బంగారం కొనాలంటేనే కుటుంబం పదిసార్లు ఆలోచించేది. ఇప్పుడు అదే పరిస్థితి సెల్‌ఫోన్‌కు వచ్చింది. చేతిలో ఉన్న ఫోన్ రెండేళ్లు కూడా కాకముందే కొత్త మోడల్ మార్కెట్లోకి వస్తోంది. పాత ధరలు చరిత్ర అవుతున్నాయి. కొత్త ధరలు షాక్ ఇస్తున్నాయి. రూ.10 వేలలో మంచి ఫోన్ దొరికే రోజులు క్రమంగా కనుమరుగవుతున్నాయి. రూ.15 వేల ఫోన్ రూ.20 వేలు దాటుతోంది. రూ.30 వేల ఫోన్ రూ.40 వేల వైపు పరుగెడుతోంది. ఇది కేవలం ద్రవ్యోల్బణం కథ కాదు. ప్రపంచ కార్పొరేట్ దిగ్గజాలు రాస్తున్న కొత్త వ్యాపార వ్యూహం. ప్రజలకు ఫోన్ లేకుండా జీవితం లేదని తెలుసుకున్న కంపెనీలు ఇప్పుడు అదే బలహీనతను బలంగా మార్చుకుంటున్నాయి. ఒకవైపు చిప్‌ల కొరత, ఏఐ ప్రభావం, తయారీ వ్యయాల పెరుగుదల అంటూ ధరలు పెంచేస్తున్నాయ్. మరోవైపు కొత్త మోడళ్లు, కొత్త పేర్లు, కొత్త ఫీచర్ల మాయాజాలంతో వినియోగదారుడి జేబుపై నిరంతరం దాడి చేస్తున్నాయి. అసలు ఖర్చు ఎంత? లాభం ఎంత? వినియోగదారుడికి దక్కుతున్న విలువ ఎంత? అనే ప్రశ్నలకు సమాధానం చెప్పే పరిస్థితి లేదు. ఫోన్ కొనడం ఇక అవసరం మాత్రమే కాదు... భవిష్యత్తులో కుటుంబ బడ్జెట్‌ను కుదేలు చేసే పెద్ద ఆర్థిక సవాల్‌గా మారబోతోందన్న హెచ్చరికలు ఇప్పుడు మార్కెట్ నుంచి వినిపిస్తున్నాయి. అందుకే సెల్‌ఫోన్ ధరల వెనుక దాగి ఉన్న అసలు ఆట ఏమిటో తెలుసుకోవాల్సిన సమయం వచ్చేసింది.



# సెల్ ఫోన్ మార్కెట్‌లో.. కార్పొరేట్ దోపిడీ

## చుక్కలనంటిన మొబైల్.. రేటు వింటే గుండె గుభేల్

ఒకప్పుడు ఇంట్లో అన్నం లేకపోయినా బతికేవారు. ఇప్పుడు ఫోన్ లేకపోతే ఒక్క రోజు కూడా గడవడం కష్టంగా మారింది. ఉదయం కళ్లు తెరిచిన క్షణం నుంచి రాత్రి నిద్రపోయే వరకు మన చేతిలో ఉండేది సెల్‌ఫోన్ మాత్రమే. బ్యాంకు ఖాతా చూడాలన్నా ఫోన్, డబ్బు పంపాలన్నా ఫోన్, పిల్లల చదువు ఫోన్, ఉద్యోగం ఫోన్, వ్యాపారం ఫోన్, ప్రభుత్వ సేవలు ఫోన్, వినోదం ఫోన్. మనిషి జీవితాన్ని నడిపించే రిమోట్ కంట్రోల్‌గా స్మార్ట్‌ఫోన్ మారిపోయింది. ఈ అవసరాన్ని ప్రపంచంలోని సెల్‌ఫోన్ కంపెనీలు చాలా ముందుగానే అర్థం చేసుకున్నాయి. "ఫోన్ కొనక తప్పదు" అనే బలహీనతను తమ అతిపెద్ద వ్యాపార అవకాశంగా మార్చుకున్నాయి. అందుకే ఒకప్పుడు రూ. 8 వేలకే దొరికిన మంచి ఫోన్ ఇప్పుడు రూ. 18 వేలైనా సరిపోవడం లేదు. అదే సమయంలో వినియోగదారుడికి నిజంగా లాభమవుతోందా? అనే ప్రశ్నకు సమాధానం మాత్రం అంత సులభంగా కనిపించడం లేదు. ధర పెరుగుతోంది. ప్రచారం పెరుగుతోంది. ప్రకటనలు పెరుగుతున్నాయి. కంపెనీల లాభాలు పెరుగుతున్నాయి. తగ్గిపోతున్నది ఒక్కటే... సామాన్యుడి జేబు. ఈ మార్పు వెనుక కేవలం చిప్ కొరత మాత్రమే లేదు. భారీ కార్పొరేట్ వ్యూహం కూడా ఉంది. ఆ వ్యూహం ఏమిటి? కంపెనీలు ఎలా ఆలోచిస్తున్నాయి? వినియోగదారుడు ఎలా చిక్కుకుంటున్నాడు? తెలుసుకుంటే ఆశ్చర్యం కలగక మానదు.

**• ధర పెంచితే కొనరని తెలుసు... అందుకే కొత్త ఎత్తుగడ**

వ్యాపారంలో పెద్ద సూత్రం ఒకటే. ప్రజలకు ఏది తప్పనిసరి అయితే దానిపైనే ఎక్కువ లాభాలు వస్తాయి. నీరు, విద్యుత్, పెట్రోల్, మందులు ఎంత అవసరమో ఇప్పుడు స్మార్ట్‌ఫోన్ కూడా అంతే అవసరమైంది. ఇదే కారణంగా కంపెనీలు ధర పెంచినా కొనుగోలుదారులు పూర్తిగా వెనక్కి తగ్గలేరు. ఉద్యోగి ఫోన్ కొనాల్సిందే. విద్యార్థి ఫోన్ కొనాల్సిందే. వ్యాపారి ఫోన్ కొనాల్సిందే. రైతు కూడా ప్రభుత్వ పథకాలు చూడాలంటే ఫోన్ తప్పదు. ఈ పరిస్థితిని కంపెనీలు అద్భుతంగా ఉపయోగించుకుంటున్నాయి. ఒక సబ్బు కంపెనీ ఒక్కసారిగా ధర పెంచితే వినియోగదారుడు వేరే బ్రాండ్‌కు వెళ్లిపోతాడు. అందుకే ఆ కంపెనీ సబ్బు బరువు తగ్గిస్తుంది. 100 గ్రాముల సబ్బును 85 గ్రాములుగా చేస్తుంది. ధర మాత్రం అలాగే ఉంచుతుంది. చూసేవారికి పెద్దగా తేడా కనిపించదు. లాభం మాత్రం కంపెనీదే. సెల్‌ఫోన్ కంపెనీలు కూడా ఇదే వ్యూహాన్ని మరింత తెలివిగా అమలు చేస్తున్నాయి. బయటకు చూస్తే ఫోన్ కొత్తగా కనిపిస్తుంది. డిజైన్ కొత్తగా ఉంటుంది. కెమెరా సంఖ్య పెరుగుతుంది. ప్రకటనలు పెద్దగా వస్తాయి. లోపల మాత్రం వినియోగదారుడికి తెలియని రాజీ మొదలవుతుంది.

**• 256 జీబీ అంటారు... అసలు ఆట మాత్రం ర్యామ్ దగ్గరే**

ఈరోజు ప్రకటనలో పెద్ద అక్షరాలతో "256జీబీ స్టోరేజ్" అని రాస్తారు. వినియోగదారుడు అదే చూసి ఆకర్షితుడవుతాడు. కానీ చిన్న అక్షరాల్లో ఉన్న అసలు విషయం చాలామంది గమనించరు. అదే ర్యామ్. ర్యామ్ అనేది ఫోన్‌కు మెదడు లాంటిది. యాప్‌లు ఎంత వేగంగా పనిచేయాలి, గేమ్‌లు ఎలా నడవాలి, వీడియోలు ఎంత సాఫీగా ప్లే కావాలి అన్నది ర్యామ్‌పై ఆధారపడి ఉంటుంది. ర్యామ్ ఖరీదైన భాగం. కంపెనీకి ఎక్కువ ఖర్చు అయ్యేది కూడా ఇదే. అందుకే కొన్నిమోడళ్లలో 256 జీబీ స్టోరేజ్ ఇస్తూ కేవలం 6 జీబీ ర్యామ్ మాత్రమే ఇస్తున్నారు. బయటకు చూస్తే ఫోన్ చాలా గొప్పగా కనిపిస్తుంది. వాస్తవానికి కంపెనీ తయారీ ఖర్చు గణనీయంగా తగ్గుతుంది. వినియోగదారుడు మాత్రం అదే ధర చెల్లిస్తాడు. తాజాగా ప్రముఖ బ్యాండ్లన్నీ కూడా ఇలాంటి దందాను మొదలుపెట్టేశాయ్. రేట్లు మాత్రం పాతవే.. ఫీచర్లు మాత్రం బేసిక్ మోడళ్లవి.

**• కొత్త మోడల్... నిజంగా కొత్తదేనా?**

ప్రతి మూడు నెలలకు కొత్త ఫోన్ వస్తోంది. ప్రతి ఆరు నెలలకు మరో సిరీస్ వస్తోంది. పేర్లు మాత్రమే మారుతున్నాయి. లోపల మార్పులు చాలాసార్లు చాలా చిన్నవే. కెమెరాలో ఒక సంఖ్య పెరుగుతుంది. స్క్రీన్ కొద్దిగా ప్రకాశవంతంగా ఉంటుంది. కొత్త రంగు వస్తుంది. అంతే. ప్రకటనల్లో మాత్రం "రివల్యూషన్", "నెక్స్ట్ జనరేషన్", "అల్టిమేట్ AI ఫోన్" అంటూ భారీ ప్రచారం చేస్తారు. పాత ఫోన్ ఇంకా బాగానే పనిచేస్తున్నా వినియోగదారుడిలో కొత్తది కొనాలనే కోరికను పెంచడం మార్కెటింగ్‌లో భాగమైంది. ఫోన్ ఇంకా బాగానే పనిచేస్తోంది. కానీ కొన్నేళ్ల తర్వాత సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌లు ఆగిపోతాయి. కొత్త యాప్‌లు నెమ్మదిగా పనిచేస్తాయి. బ్యాటరీ పనితీరు తగ్గుతుంది. చివరకు "కొత్త ఫోన్ కొనాల్సిందే" అనే పరిస్థితి వస్తుంది. దీన్ని టెక్నాలజీ ప్రపంచంలో "అప్‌గ్రేడ్ సైకిల్" అంటారు. వినియోగదారుడు అవసరం లేకపోయినా కొత్త మోడల్ కొనాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. కంపెనీలకు మాత్రం నిరంతర ఆదాయం వస్తుంది. ఇటీవల ప్రపంచవ్యాప్తంగా కృత్రిమ మేధస్సు విపరీతంగా పెరిగింది. AI డేటా సెంటర్లకు అవసరమైన మెమరీ చిప్‌లకు భారీ డిమాండ్ ఏర్పడింది. అదే చిప్‌లను తయారు చేసే పరిశ్రమలు ఇప్పుడు ఎక్కువ ఉత్పత్తిని AI రంగానికి మళ్లిస్తున్నాయి. దీని ప్రభావం మొబైల్ పరిశ్రమపై నేరుగా పడింది. మొబైల్‌లో ఉపయోగించే DRAM, NAND మెమరీ ధరలు పలుమార్లు పెరిగాయి. తయారీ ఖర్చు ఒక్కసారిగా ఎగబాకింది. ఆ భారాన్ని కంపెనీలు పూర్తిగా భరించడం లేదు. వినియోగదారుడి మీదకు నెట్టేస్తున్నాయి.



- ◆ సెల్‌ఫోన్ ధరల షాక్.. జేబులకు చిల్లు
- ◆ ఆకాశమే హద్దుగా సెల్‌ఫోన్ ధరలు
- ◆ ఫోన్ ధరల వెనుక అసలు మర్మం
- ◆ ఫోన్ ధరల మోత.. సామాన్యుడికి వాత

**• ఫోన్ కొనాలంటే గుండె దడ.. రూ.10 వేల ఫోన్ ఇప్పుడు కలే!**

ఒకప్పుడు రూ.8 వేల నుంచి రూ.10 వేల మధ్యే మంచి స్మార్ట్‌ఫోన్ దొరికేది. 4జీబీ ర్యామ్, 64జీబీ స్టోరేజ్, మంచి కెమెరా, బలమైన బ్యాటరీ ఉండేది. ఇప్పుడు అదే ధరలో దొరికే ఫోన్లు చాలా తక్కువ. దొరికినా ఫీచర్లు తగ్గిపోయాయి. కొన్ని కంపెనీలు ఆ ధరలో 5జీ ఫోన్ ఇవ్వడం కూడా మానేశాయి. మార్కెట్ పరిశోధన సంస్థల అంచనాల ప్రకారం రూ.15 వేల లోపు ఫోన్ల మార్కెట్ భారీగా కుంచించుకుపోతోంది. సామాన్యుడికి అందుబాటులో ఉన్న స్మార్ట్‌ఫోన్ ఇప్పుడు క్రమంగా దూరమవుతోంది. ఒకప్పుడు కంపెనీలు ఎక్కువ ఫీచర్లు ఇచ్చి వినియోగదారుడిని ఆకట్టుకునేవి. ఇప్పుడు అదే కంపెనీలు వినియోగదారుడి మనస్తత్వాన్నే అధ్యయనం చేస్తున్నాయి. ఏ ఫీచర్ చూసి ఫోన్ కొంటాడు? ఏ పదం వింటే ఆకర్షితుడవుతాడు? ఏ రంగు నచ్చుతుంది? ఏ ప్రకటన ప్రభావం చూపుతుంది? అనే అంశాలపై కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాయి. "200 మెగాపిక్సెల్ కెమెరా", "AI ఫోన్", "అల్ట్రా గేమింగ్", "ప్రీమియం డిజైన్" వంటి మాటలతో కొనుగోలుదారుడిని ఆకర్షిస్తున్నాయి. కానీ రోజూ ఉపయోగించే స్పీడ్, ర్యామ్ నాణ్యత, స్టోరేజ్ వేగం, దీర్ఘకాల పనితీరు గురించి చాలా తక్కువగా మాట్లాడుతున్నాయి. ప్రచారం ఒకటి... వాస్తవం మరోటి అనే పరిస్థితి ఏర్పడుతోంది.

**• చార్జర్ తీసేశారు... ధర మాత్రం తగ్గలేదు**

సెల్‌ఫోన్ పరిశ్రమలో ఇప్పుడు అమ్మకాల కంటే లాభాలపైనే ఎక్కువ దృష్టి ఉంది. గతంలో తక్కువ లాభంతో ఎక్కువ ఫోన్లు అమ్మేవి. ఇప్పుడు తక్కువ ఫోన్లు అమ్మినా ఒక్కో ఫోన్‌పై ఎక్కువ లాభం రావాలనే వ్యూహం అమలు చేస్తున్నారు. దీని కోసం తయారీ ఖర్చును తగ్గించే ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకుంటున్నారు. ఒక భాగం నాణ్యత తగ్గించడం, ర్యామ్ పరిమితం చేయడం, ఛార్జర్ తొలగించడం, బాక్స్‌లో యాక్సెసరీలు తగ్గించడం వంటి మార్పులతో కోట్ల రూపాయల ఖర్చు ఆదా చేస్తున్నారు. ఆ ఆదా మొత్తాన్ని వినియోగదారుడికి ఇవ్వడం లేదు. లాభాలుగా మార్చుకుంటున్నారు. కొన్ని సంవత్సరాల క్రితం ఫోన్ కొనుగోలు చేస్తే ఛార్జర్, ఇయర్‌ఫోన్స్, కేబుల్ అన్నీ బాక్స్‌లో ఉండేవి. ఇప్పుడు చాలా మోడళ్లలో ఛార్జర్ కూడా ఇవ్వడం లేదు. కారణం "పర్యావరణ పరిరక్షణ" అని చెబుతున్నారు. ప్రశ్న ఒక్కటే. ఛార్జర్ తీసేసిన తర్వాత ఫోన్ ధర ఎంత తగ్గింది? చాలాచోట్ల సమాధానం సున్నా. అంటే ఖర్చు తగ్గింది కంపెనీకి. అదనపు డబ్బు చెల్లించింది వినియోగదారుడే.

**• ఈఎంఐ... కొత్త ఉచ్చు.. సామాన్యుడే అసలు బాధితుడు**

రూ.50 వేల ఫోన్ ఒకేసారి కొనలేని పరిస్థితి. వెంటనే కంపెనీలు మరో మార్గం చూపుతున్నాయి. "రోజుకు రూ.80 మాత్రమే", "నెలకు రూ.1,999 మాత్రమే" అనే ప్రకటనలు కనిపిస్తున్నాయి. నెలవారీ వాయిదా చిన్నదిగా కనిపిస్తుంది. మొత్తం ఖర్చు మాత్రం చాలా ఎక్కువ. అవసరం లేని ఫోన్ కూడా ఈఎంఐ కారణంగా కొనేస్తున్నారు. చివరకు రెండు, మూడు సంవత్సరాలు అప్పు చెల్లిస్తూ గడపాల్సి వస్తోంది. ఈఎంఐ సౌకర్యం వినియోగదారుడికి ఉపయోగమే అయినా, అవసరం లేని ఖర్చును పెంచే సాధనంగా కూడా మారుతోంది. ధరలు పెరిగితే అత్యధికంగా ఇబ్బంది పడేది మధ్యతరగతి కుటుంబాలే. పిల్లల చదువుకు ఒక ఫోన్, ఉద్యోగానికి మరో ఫోన్, ఇంట్లో పెద్దలకు మరో ఫోన్ కావాల్సిన పరిస్థితి ఉంది. ఒక కుటుంబంలో మూడు ఫోన్లు మార్చాలంటే లక్ష రూపాయలకు దగ్గరగా ఖర్చు అవుతోంది. ఫోన్ కొనడం ఇప్పుడు విలాసం కాదు. తప్పనిసరి ఖర్చు. అందుకే ధర పెరుగుదల నేరుగా కుటుంబ బడ్జెట్‌పై ప్రభావం చూపుతోంది.

**• కొనాలా... వేచి చూడాలా?**

మరోవైపు కొత్త ఫోన్ల ధరలు పెరగడంతో చాలా మంది వాడిన ఫోన్ల వైపు చూస్తున్నారు. రెండు సంవత్సరాల పాత ప్రీమియం ఫోన్, కొత్త బడ్జెట్ ఫోన్ కంటే మెరుగ్గా ఉంటోందనే భావన పెరుగుతోంది. దీంతో రీఫర్బిష్డ్ మార్కెట్ వేగంగా విస్తరిస్తోంది. ఒకప్పుడు వాడిన ఫోన్ కొనడానికి వెనుకాడిన వినియోగదారుడు, ఇప్పుడు అదే ఉత్తమ ఎంపికగా భావిస్తున్నాడు. పరిశ్రమ విశ్లేషకుల అంచనాల ప్రకారం మెమరీ చిప్‌ల సరఫరా త్వరగా సాధారణ స్థితికి చేరే అవకాశం తక్కువ. AI రంగానికి డిమాండ్ ఇంకా పెరుగుతోంది. అదే కొనసాగితే మొబైల్ తయారీ ఖర్చు కూడా తగ్గకపోవచ్చు. దీని ప్రభావం 2027 వరకు కొనసాగవచ్చని నిపుణులు భావిస్తున్నారు. భారీ పండుగ ఆఫర్లు కూడా గతంలా కనిపించకపోవచ్చు. డిస్కౌంట్ పేరుతో ఈఎంఐలు, ఎక్స్చేంజ్ ఆఫర్లు ఎక్కువగా కనిపించే అవకాశం ఉంది. ఫోన్ అత్యవసరమైతే అవసరానికి తగ్గ మోడల్ మాత్రమే కొనడం మంచిది. ప్రకటనలు చూసి నిర్ణయం తీసుకోవడం కంటే ర్యామ్, ప్రాసెసర్, సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌లు, బ్యాటరీ, సేవా కేంద్రాల గురించి తెలుసుకోవాలి. ప్రతి కొత్త మోడల్ నిజంగా కొత్తదే అనుకోవడం పొరపాటు. చాలాసార్లు పేరు మాత్రమే కొత్తది. లోపల మార్పులు చాలా స్వల్పం. అందుకే ప్రకటన కంటే పనితీరును నమ్మడం తెలివైన నిర్ణయం.

**• ఫోన్ కొనేది మనమే... లాభపడేది ఎవరు?**

స్మార్ట్‌ఫోన్ ఇప్పుడు కేవలం కమ్యూనికేషన్ సాధనం కాదు. అది ప్రపంచాన్ని మన అరచేతిలో పెట్టిన పరికరం. అదే సమయంలో కార్పొరేట్ ప్రపంచానికి బంగారు గని కూడా. ప్రజల అవసరాన్ని అవకాశంగా మార్చుకొని ప్రతి ఏడాది కొత్త మోడళ్లు, కొత్త పేర్లు, కొత్త ప్రచారాలతో కంపెనీలు కోట్లాది రూపాయల లాభాలు ఆర్జిస్తున్నాయి. ధరలు పెరగడానికి చిప్ కొరత, AI ప్రభావం, తయారీ వ్యయాలు వంటి వాస్తవ కారణాలు ఉన్నా, వాటితో పాటు మార్కెటింగ్ వ్యూహాలు, మోడల్ మార్పుల మాయాజాలం, వినియోగదారుడి మానసికతను లక్ష్యంగా చేసుకున్న వ్యాపార పద్ధతులు కూడా కీలక పాత్ర పోషిస్తున్నాయి. చివరికి ప్రశ్న ఒక్కటే... సెల్‌ఫోన్ మన జీవితాన్ని సులభం చేస్తోందా? లేక కార్పొరేట్ కంపెనీల లాభాలను మాత్రమే మరింత సులభం చేస్తోందా?



## సెల్‌ఫోన్ ధరలు పెరగడానికి 5 కీలక కారణాలు

**♦ AI ప్రభావమే ప్రధాన కారణం**

ప్రపంచవ్యాప్తంగా AI డేటా సెంటర్లకు మెమరీ చిప్‌ల డిమాండ్ భారీగా పెరగడంతో మొబైల్ ఫోన్లలో ఉపయోగించే RAM, స్టోరేజ్ చిప్‌ల ధరలు పలుమార్లు పెరిగాయి. దీంతో ఫోన్ తయారీ వ్యయం కూడా గణనీయంగా పెరిగింది.

**♦ మెమరీ చిప్‌ల కొరత**

DRAM, NAND వంటి మెమరీ చిప్‌ల ఉత్పత్తిని తయారీ సంస్థలు AI సర్వర్లకు మళ్లిస్తున్నాయి. ఫలితంగా మొబైల్ పరిశ్రమకు చిప్‌ల సరఫరా తగ్గి, వాటి ధరలు పెరిగి ఫోన్ ధరలపై నేరుగా ప్రభావం చూపుతున్నాయి.

**♦ కంపెనీల లాభాల వ్యూహం**

కొత్త మోడళ్లు, AI ఫీచర్లు, ప్రీమియం డిజైన్ పేరుతో కంపెనీలు అధిక ధరలు వసూలు చేస్తున్నాయి. తయారీ ఖర్చు పెరిగినంతకంటే ఎక్కువగా మార్కెట్ ధరలను పెంచి లాభాలను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నాయి.

**♦ అత్యవసర వస్తువుగా మారిన స్మార్ట్‌ఫోన్**

బ్యాంకింగ్, యూపీఐ, చదువు, ఉద్యోగం, ప్రభుత్వ సేవలు, వ్యాపారం వంటి ప్రతి పనికీ ఫోన్ తప్పనిసరి కావడంతో ధరలు పెరిగినా వినియోగదారులు కొనక తప్పని పరిస్థితి ఏర్పడింది. ఈ అవసరాన్ని కంపెనీలు వ్యాపార అవకాశంగా మలుచుకుంటున్నాయి.

**♦ తగ్గుతున్న ఆఫర్లు.. పెరుగుతున్న ధరలు**

ఒకప్పుడు పండుగల సమయంలో భారీ డిస్కౌంట్లు కనిపించేవి. ఇప్పుడు ధరలు పెంచి, డిస్కౌంట్ పేరుతో ఈఎంఐలు, ఎక్స్చేంజ్ ఆఫర్లు మాత్రమే ఇస్తున్నారు. దీంతో సామాన్యుడిపై ఫోన్ కొనుగోలు భారం మరింత పెరుగుతోంది.



# పెల్లెట్ గన్.. దెబ్బకు ఐ సైట్ గాన్

పార్లమెంట్ ముట్టడికి బయలుదేరిన నిరసనకారులు... క్షణాల్లో యుద్ధభూమిని తలపించిన దృశ్యాలు... గాల్లో ఎగిరిన టియర్ గ్యాస్... లాఠీచార్జ్... ఇప్పుడు పెల్లెట్ గన్‌ల వివాదం దేశాన్ని కుదిపేస్తోంది. "ప్రాణాలు తీయని ఆయుధం"గా ప్రభుత్వాలు చెబుతున్న పెల్లెట్ గన్‌లు నిజంగా అంత సురక్షితమేనా? ఢిల్లీలో గాయపడిన యువకుడి కంటి కింద నుంచి శస్త్రచికిత్స చేసి పెల్లెట్‌లు తొలగించాల్సి రావడం ఆందోళన పెంచింది. మరోవైపు షాక్ బ్యాటన్‌తో మహిళపై దాడి చేసినట్లు వైరల్ అవుతున్న వీడియోలు కొత్త సందేహాలకు తావిస్తున్నాయి. పోలీసులు మాత్రం పెల్లెట్ గన్‌లు వాడలేదని చెబుతున్నారు. గతంలో కశ్మీర్, మణిపూర్, రైతుల ఉద్యమాల్లో తీవ్ర వివాదాలకు కారణమైన ఈ ఆయుధాలు మరోసారి జాతీయ చర్చగా మారాయి. గుంపు నియంత్రణ పేరుతో వాడుతున్న ఈ పరికరాలు ఎంత ప్రమాదకరం? చట్టం ఏమి చెబుతోంది? ప్రపంచ దేశాలు ఎలా వ్యవహరిస్తున్నాయి? సామాన్యులు తప్పనిసరిగా తెలుసుకోవాల్సిన పూర్తి వివరాలు మీ కోసం.





## ప్రాణాలు తీయదంటారు.. కళ్ల చూపు పోతుందెందుకు?

- దేశవ్యాప్తంగా చర్చకు దారి తీసిన పెల్లెట్ గన్‌లు
- పెల్లెట్ గన్‌లు మళ్లీ కలకలం..
- ప్రజాస్వామ్యానికి కొత్త ప్రశ్నలు
- పెల్లెట్ గన్ వివాదం.. నిరసనల నియంత్రణా? ప్రాణాల ముప్పా?



ఢిల్లీలో పార్లమెంట్ ముట్టడి సందర్భంగా జరిగిన ఘర్షణలు దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు కారణమయ్యాయి. కాక్రోచ్ జనతా పార్టీ పిలుపుతో నిర్వహించిన నిరసనలో పలువురు గాయపడగా, ఒక నిరసనకారుడికి పెల్లెట్ గన్ గాయాలైనట్లు బయటపడింది. మరో మహిళపై షాక్ బ్యాటన్ ఉపయోగించిన వీడియో కూడా వెలుగులోకి రావడంతో భద్రతా బలగాల చర్యలపై ప్రశ్నలు మొదలయ్యాయి. ఢిల్లీ పోలీసులు మాత్రం పెల్లెట్ గన్‌లను ఉపయోగించలేదని చెబుతున్నారు. అయినప్పటికీ ఘటన స్థలంలో కేంద్ర రిజర్వ్ పోలీసు దళానికి చెందిన ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్.. ఆర్ఏఎఫ్ మోహరించిందన్న విషయం చర్చనీయాంశమైంది. ఆర్ఏఎఫ్ వద్ద పెల్లెట్ గన్‌లు, షాక్ బ్యాటన్‌లు సాధారణ సామగ్రిలో భాగంగా ఉంటాయి. దీంతో అసలు పెల్లెట్ గన్ అంటే ఏమిటి? వాటిని ఎందుకు ఉపయోగిస్తారు? అవి నిజంగా ప్రాణాంతకం కావా? సామాన్యులు తెలుసుకోవాల్సిన అంశాలు ఏమిటి? అనే ప్రశ్నలు ముందుకు వచ్చాయి.

### పెల్లెట్ గన్ అంటే అసలు ఏమిటి?

పెల్లెట్ గన్ అనేది గుంపులను చెదరగొట్టేందుకు ప్రపంచంలోని అనేక దేశాలు ఉపయోగించే "ప్రాణాలు తీయని ఆయుధం"గా అధికారికంగా పరిగణిస్తారు. టియర్ గ్యాస్, వాటర్ కానన్, పెప్పర్ స్ప్రే, టేజర్ గన్‌ల మాదిరిగానే ఇది కూడా గుంపు నియంత్రణ పరికరంగా వాడతారు. వేటలో, అడవి జంతువుల నియంత్రణలో కూడా కొన్ని రకాల పెల్లెట్ గన్‌లు ఉపయోగిస్తారు. అయితే నిరసనల సమయంలో ఉపయోగించే పెల్లెట్ గన్‌ల ఉద్దేశం వ్యక్తిని చంపడం కాదని, కదలకుండా చేయడమేనని అధికారులు చెబుతుంటారు. కానీ దగ్గర నుంచి కాల్చితే తీవ్ర గాయాలు కావచ్చు. ముఖ్యంగా కళ్లు, మెడ, ముఖం, ఛాతీ వంటి సున్నిత భాగాల్లో తగిలితే శాశ్వత నష్టం కలిగే ప్రమాదం ఉంటుంది.

### పెల్లెట్ గన్ ఎలా పనిచేస్తుంది? ఎందుకు 'ప్రాణాంతకం కాదు' అంటారు?

సాధారణ బుల్లెట్‌లా ఒక్క గుండు బయటకు రావడం కాదు. ఒకే కార్ట్రిడ్జ్‌లో వందల సంఖ్యలో చిన్న చిన్న లోహపు గుళికలు ఉంటాయి. ట్రిగ్గర్ నొక్కగానే అవి ఒక్కసారిగా విస్తృతంగా చెల్లాచెదురవుతాయి. ఈ గుళికలు సీసంతో తయారవుతాయి. కొన్ని గుండ్రంగా ఉంటాయి. మరికొన్ని అసమాన ఆకారంలో ఉంటాయి. కాల్చిన దూరం, గన్ రకం ఆధారంగా వందల మీటర్ల వరకు వ్యాపిస్తాయి. దగ్గర నుంచి తగిలితే చర్మాన్ని చీల్చుకొని శరీరంలోకి చొచ్చుకుపోయే ప్రమాదం ఉంటుంది. అందుకే పోలీసు మార్గదర్శకాల ప్రకారం నడుము కింది భాగానికే లక్ష్యంగా కాల్చాలని సూచనలు ఉంటాయి. పెల్లెట్ గన్‌లను "నాన్ లెథల్ వెపన్"గా పేర్కొంటారు. అంటే ప్రాణాలు తీసే ఉద్దేశంతో రూపొందించిన ఆయుధం కాదన్నమాట. అయితే ఇది పూర్తిగా సురక్షితమని చెప్పలేము. గుళికలు కళ్లలోకి దూసుకెళితే చూపు కోల్పోయే ప్రమాదం ఉంది. మెడలో, ఛాతీలో, తలకు తగిలితే ప్రాణాపాయం కూడా సంభవించవచ్చు. అందుకే మానవ హక్కుల సంస్థలు వీటి వినియోగంపై ఎప్పటి నుంచో అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. "ప్రాణాలు తీయని ఆయుధం" అనే పేరు ఉన్నప్పటికీ తీవ్ర వికలాంగత్వానికి దారితీసిన ఘటనలు గతంలో అనేకం నమోదయ్యాయి.

### ఢిల్లీలో ఏమి జరిగింది? పోలీసుల సమాధానం ఏమిటి?

జూలై 20న పార్లమెంట్ వైపు సాగిన నిరసనలో గాయపడిన వారిలో గురుగ్రామ్‌కు చెందిన 25 ఏళ్ల షేక్ ఇర్షాద్ మన్సూరీ ఒకరు. ఆయన ముఖం, శరీరంపై దాదాపు 30 నుంచి 40 పెల్లెట్ గాయాలు ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. కంటి కింద ఇరుక్కున్న పెల్లెట్‌లను తొలగించేందుకు ప్రభుత్వ ఆసుపత్రిలో శస్త్రచికిత్స నిర్వహించారు. మెడలోకి చొచ్చుకుపోయిన కొన్ని గుళికలు తీవ్రంగా గాయపరిచినట్లు సమాచారం. జబల్‌పూర్‌కు చెందిన మన్సూరీ గురుగ్రామ్‌లో ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ సంఘీభావంగా నిరసనకు హాజరయ్యాడు. ఇదే ఘటనలో ఒక మహిళపై షాక్ బ్యాటన్ ఉపయోగించిన వీడియో కూడా వెలుగులోకి వచ్చింది. దీంతో దేశ రాజధానిలో తొలిసారి పెల్లెట్ గన్‌లు, షాక్ బ్యాటన్‌లు ఉపయోగించారా అన్న ప్రశ్న తీవ్రంగా వినిపిస్తోంది. ఢిల్లీ పోలీసులు మాత్రం పెల్లెట్ గన్‌లు ఉపయోగించలేదని స్పష్టంగా ప్రకటించారు. నిరసన హింసాత్మకంగా మారిందని, చట్టబద్ధమైన చర్యలే తీసుకున్నామని తెలిపారు. అయితే సంఘటన సమయంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కూడా విధుల్లో ఉండటం గమనార్హం. ఆర్ఏఎఫ్ సిబ్బందికి పెల్లెట్ గన్‌లు, షాక్ బ్యాటన్‌లు అధికారిక సామగ్రిలో భాగమే. దీంతో గాయాలకు కారణం ఏమిటన్న దానిపై విచారణకు ప్రాధాన్యం పెరిగింది.

### భారత్‌లో మొదట ఎప్పుడు వాడారు?

### 2016లో ఎందుకు తీవ్ర వివాదం?

2010లో జమ్మూ కశ్మీర్‌లో భారీ నిరసనలు చెలరేగాయి. పోలీసుల కాల్పుల్లో 112 మంది మరణించడంతో తీవ్ర విమర్శలు వచ్చాయి. ఆ తరువాత కేంద్ర ప్రభుత్వం ప్రాణనష్టం తగ్గించేందుకు ప్రత్యామ్నాయంగా పెల్లెట్ గన్‌లను ప్రవేశపెట్టింది. ఉద్దేశం ప్రాణాలు కాపాడటమే అయినప్పటికీ తర్వాతి కాలంలో వాటి వినియోగంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. హిజ్బుల్ ముజాహిదీన్ కమాండర్ బుర్హాన్ వానీ ఎన్‌కౌంటర్ తరువాత కశ్మీర్ వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు జరిగాయి. ఆ సమయంలో సీఆర్పీఎఫ్ పెల్లెట్ గన్‌లను విస్తృతంగా ఉపయోగించింది. ఫలితంగా వందలాది మంది కళ్లకు గాయాలయ్యాయి. అనేక మంది శాశ్వతంగా చూపు కోల్పోయారు. అధికారిక సమాచారం ప్రకారం 13 మంది ప్రాణాలు కోల్పోయారు. 250 మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనల తరువాత పెల్లెట్ గన్‌లను పూర్తిగా నిషేధించాలని దేశవ్యాప్తంగా డిమాండ్లు వచ్చాయి.

### తర్వాత మార్పులు ఎందుకు చేశారు? భద్రతా బలగాల వాదన ఏమిటి?

పెల్లెట్ గన్‌లపై తీవ్ర విమర్శలు రావడంతో 2017లో కేంద్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయాలను పరిశీలించింది. లోహపు గుళికలకు బదులుగా ప్లాస్టిక్ తల కలిగిన బుల్లెట్‌లను పరీక్షించింది. చండీగఢ్‌లోని టెర్మినల్ బాలిస్టిక్స్ రీసెర్చ్ ల్యాబ్ వాటిని పరీక్షించింది. ఇప్పటికే భద్రతా బలగాల వద్ద ఉన్న ఆయుధాలతోనే వీటిని ప్రయోగించేలా రూపొందించారు. గాయాల తీవ్రత తగ్గుతుందని అధికారులు భావించారు. అయినప్పటికీ పెల్లెట్ గన్‌లు పూర్తిగా తొలగించబడలేదు. నిరసనల సమయంలో రాళ్ల దాడులు, హింసాత్మక ఘటనలు పెరిగితే పోలీసుల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుందని భద్రతా సంస్థలు చెబుతున్నాయి. 2016లో కశ్మీర్ అల్లర్ల సమయంలో వెయ్యికి పైగా సీఆర్పీఎఫ్ సిబ్బంది గాయపడినట్లు అధికారిక గణాంకాలు వెల్లడించాయి. అందువల్ల ప్రత్యక్ష కాల్పుల కంటే పెల్లెట్ గన్‌లు తక్కువ ప్రమాదకరమని భద్రతా సంస్థలు వాదిస్తుంటాయి.

### 2024 రైతుల ఉద్యమంలోనూ ఆరోపణలు.. షాక్ బ్యాటన్ ఏంటి?

పంజాబ్-హర్యానా సరిహద్దులో ఖనౌరీ, శంభు బార్డర్ల వద్ద జరిగిన రైతుల ఉద్యమ సమయంలో కూడా పెల్లెట్ గన్‌లు ఉపయోగించారన్న ఆరోపణలు వచ్చాయి. పోలీసులు వాటిని ఖండించారు. రైతు సంఘాలు మాత్రం పలువురు గాయపడినట్లు ఆరోపించాయి. ఈ ఘటనపై కూడా పెద్ద చర్చ జరిగింది. 2023లో మణిపూర్‌లో జాతి ఘర్షణల సమయంలో నిరసనకారులపై పెల్లెట్ గన్‌లు ఉపయోగించారన్న ఆరోపణలు వెలువడ్డాయి.

షాక్ బ్యాటన్ కూడా ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ వినియోగించే ప్రత్యేక పరికరం. బయటకు చూస్తే సాధారణ లాఠీలా కనిపిస్తుంది. కానీ ఇందులో విద్యుత్ షాక్ ఇచ్చే వ్యవస్థ ఉంటుంది. దగ్గరకు వచ్చిన వ్యక్తిని తాత్కాలికంగా అదుపులోకి తెచ్చేందుకు దీన్ని ఉపయోగిస్తారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ 2021లో దీని సాంకేతిక ప్రమాణాలను ఖరారు చేసింది. ఒక కిలోలోపు బరువు ఉండాలి. 450 నుంచి 700 మిల్లీమీటర్ల పొడవు ఉండాలి. నీటిని తట్టుకునే సామర్థ్యం ఉండాలి. రీచార్జ్ అయ్యే బ్యాటరీతో పనిచేయాలి. ఒక్కసారి పూర్తి ఛార్జ్ చేస్తే కనీసం వెయ్యి విద్యుత్ షాక్‌లు ఇవ్వగలగాలి.

### మానవ హక్కుల సంస్థల ఆందోళన

మానవ హక్కుల సంఘాలు పెల్లెట్ గన్‌ల వినియోగాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. "ప్రాణాంతకం కాదు" అనే నిర్వచనం వాస్తవ పరిస్థితులకు సరిపోదని చెబుతున్నాయి. కళ్ల చూపు కోల్పోయిన బాధితులు, శాశ్వత వికలాంగత్వం పొందిన వారి ఉదాహరణలను ప్రస్తావిస్తున్నాయి. ప్రతి నిరసనను హింసాత్మకంగా చూడకూడదని, గుంపును నియంత్రించే ముందు సంభాషణ, హెచ్చరిక, టియర్ గ్యాస్, వాటర్ కానన్ వంటి ప్రత్యామ్నాయాలను వినియోగించాలని సూచిస్తున్నాయి. నిరసనల్లో పాల్గొనే వారు భద్రతా సూచనలను తప్పనిసరిగా పాటించాలి. పోలీసులు ప్రకటించే నిషేధాజ్ఞలు, మార్గదర్శకాలను గౌరవించాలి. ఘర్షణలు ప్రారంభమయ్యే సూచనలు కనిపిస్తే వెంటనే సురక్షిత ప్రాంతానికి వెళ్లాలి. ముఖం, కళ్లు రక్షించే సామగ్రి ఉంటే ఉపయోగించాలి. గాయాలైతే ఆలస్యం చేయకుండా వైద్య చికిత్స తీసుకోవాలి. వీడియోలు, ఫోటోలు, ప్రత్యక్ష సాక్ష్యాలు భవిష్యత్ విచారణల్లో కీలక ఆధారాలుగా మారే అవకాశం ఉంటుంది. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి ఉంది. అదే సమయంలో శాంతిభద్రతలు కాపాడే బాధ్యత ప్రభుత్వంపై ఉంటుంది. ఈ రెండు అంశాల మధ్య సమతుల్యత పాటించడం అత్యంత కీలకం. పెల్లెట్ గన్‌లు నిజంగా చివరి ప్రత్యామ్నాయంగానే ఉపయోగిస్తున్నారా? వాటి వల్ల కలిగే నష్టం ఎంత వరకు సమంజసం? ప్రత్యామ్నాయాలు మరింత మెరుగ్గా ఉన్నాయా? వంటి ప్రశ్నలకు సమాధానాలు వెతకాల్సిన అవసరం ఉంది. ఢిల్లీ ఘటన మరోసారి ఈ చర్చను దేశం ముందుకు తీసుకొచ్చింది. ప్రజల భద్రత, పౌర హక్కులు, చట్ట అమలు మధ్య సమతుల్యత ఎలా ఉండాలన్న అంశంపై రాబోయే రోజుల్లో మరింత విస్తృత చర్చ జరిగే అవకాశం కనిపిస్తోంది.

**□ పెల్లెట్ గన్ అంటే ఏమిటి?:**
పెల్లెట్ గన్‌ను పోలీసులు, భద్రతా బలగాలు గుంపులను చెదరగొట్టేందుకు "ప్రాణాంతకం కాని ఆయుధం"గా ఉపయోగిస్తారు. అయితే దగ్గర నుంచి ప్రయోగిస్తే కళ్ల చూపు కోల్పోయే ప్రమాదంతో పాటు తీవ్ర గాయాలు అయ్యే అవకాశం ఉంటుంది.

**□ ఢిల్లీలో కొత్త వివాదం:**
జూలై 20న జరిగిన నిరసనల్లో ఒక యువకుడికి పెల్లెట్ గాయాలయ్యాయని ఆరోపణలు వచ్చాయి. మహిళపై షాక్ బ్యాటన్ ఉపయోగించిన వీడియో కూడా వెలుగులోకి రావడంతో భద్రతా బలగాల చర్యలపై దేశవ్యాప్తంగా చర్చ మొదలైంది. పోలీసులు మాత్రం ఈ ఆరోపణలను ఖండించారు.

**□ కశ్మీర్ నుంచే ప్రారంభం:**
2010లో జమ్మూకశ్మీర్‌లో మొదటిసారి పెల్లెట్ గన్‌లను వినియోగించారు. 2016లో బుర్హాన్ వానీ ఎన్‌కౌంటర్ తర్వాత జరిగిన నిరసనల్లో వందలాది మంది గాయపడగా, పలువురు శాశ్వతంగా చూపు కోల్పోవడంతో దేశవ్యాప్తంగా తీవ్ర విమర్శలు వచ్చాయి.

**□ రైతుల ఉద్యమంలోనూ ఆరోపణలు:**
2024లో పంజాబ్–హర్యానా సరిహద్దులో జరిగిన రైతుల ఉద్యమ సమయంలో కూడా పెల్లెట్ గన్‌లు ఉపయోగించారన్న ఆరోపణలు వచ్చాయి. పోలీసులు ఖండించినా రైతు సంఘాలు పలువురు గాయపడినట్లు ప్రకటించాయి.

**□ ప్రజాస్వామ్యంలో కీలక ప్రశ్న:**
శాంతి భద్రతల పేరుతో పెల్లెట్ గన్‌ల వినియోగం ఎంతవరకు సమంజసం? నిరసన హక్కు, ప్రజల భద్రత మధ్య సమతుల్యత ఎలా ఉండాలి? ఈ ప్రశ్నలపై దేశవ్యాప్తంగా మరోసారి చర్చ ప్రారంభమైంది.



# ఇప్పటి వరకు ఇలాంటి టాలెంట్ చూడలే

- వైభవ్ సూర్యవంశీ మామూలోడు కాదు
- అసాధారణ ప్రతిభ ఉందన్న హర్భజన్

భారత మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీపై ప్రశంసల వర్షం కురిపించారు. అతడు అసాధారణ ప్రతిభ కలిగిన ఆటగాడని, తన క్రికెట్ జీవితంలో ఇలాంటి టాలెంట్‌ను చూడలేదని వ్యాఖ్యానించారు. నిర్భయంగా బ్యాటింగ్ చేయడం, తన సహజ ఆటతీరుపై పూర్తి నమ్మకంతో ఆడటం వైభవ్ ప్రత్యేకత అని చెప్పారు. నేటి యువ ఆటగాళ్లు స్వేచ్ఛగా ఆడేందుకు ప్రోత్సాహం లభిస్తోందని, అదే వారి విజయానికి కారణమని పేర్కొన్నారు. ఐపీఎల్ అరంగేట్రానికి ముందు కోచ్ రాహుల్ ద్రావిడ్ తొలి బంతికి ఏం చేస్తావని అడిగితే, తన షాట్ పరిధిలో ఉంటే సిక్సర్ కొడతానని వైభవ్ చెప్పాడని, ఆ మాటను నిలబెట్టుకుంటూ తొలి బంతినే స్టాండ్స్‌లోకి పంపాడని హర్భజన్ గుర్తు చేశారు. వైభవ్ సూర్యవంశీ భవిష్యత్తులో భారత క్రికెట్‌కు గొప్ప ఆస్తిగా మారే సామర్థ్యం ఉందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# టీమిండియాకు గాయాల గుబులు



## కమ్యూనికేషన్ గ్యాప్‌తో కొత్త చిక్కులు

ఇటీవల ఇంగ్లండ్ పర్యటనలో వరుస గాయాలు టీమిండియాను తీవ్రంగా ఇబ్బంది పెట్టాయి. ముఖ్యంగా హామ్‌స్ట్రింగ్ గాయాలు పెరగడంతో ఆటగాళ్ల ఫిట్‌నెస్ నిర్వహణపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, జట్టు యాజమాన్యం, సహాయక సిబ్బంది మధ్య సరైన సమన్వయం లేకపోవడమే దీనికి కారణమని నివేదికలు పేర్కొన్నాయి. గత ఏడాది నుంచి అమలులోకి వచ్చిన కొత్త విధానానికి కొందరు సీనియర్ ఆటగాళ్లు పూర్తిగా అలవాటు పడలేకపోతున్నారని సమాచారం. వాషింగ్టన్ సుందర్, నితీశ్ రెడ్డి, హర్షిత్ రాణా వంటి ఆటగాళ్లు తరచూ గాయాల బారిన పడటం ఆందోళన కలిగిస్తోంది. హర్షిత్ రాణా పూర్తిగా కోలుకోకముందే జట్టులోకి రావడం, నితీశ్ రెడ్డి వేగం పెంచే క్రమంలో శరీరంపై అధిక ఒత్తిడి పడటం కూడా చర్చనీయాంశమైంది. టీ20 ప్రపంచకప్ సమయంలో వాషింగ్టన్ సుందర్‌ను కూడా త్వరగా బరిలోకి దింపినట్లు నివేదిక పేర్కొంది. వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ సైతం వరుస గాయాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. జట్టుతో లేని సమయంలో ఆటగాళ్లకు వైద్య బృందం నుంచి తగిన మార్గదర్శకాలు అందడం లేదన్న ఆందోళన కూడా వ్యక్తమవుతోంది. కీలక టోర్నీల ముందు ఫిట్‌నెస్ నిర్వహణ, వైద్య పర్యవేక్షణ, సమన్వయ వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని క్రికెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.



# 16 ఏళ్ల తర్వాత ఇండియాకు వచ్చేస్తున్నా

- లలిత్ మోదీ ప్రకటన

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) వ్యవస్థాపకుడు లలిత్ మోదీ వచ్చే ఏడాది ప్రారంభంలో భారత్‌కు తిరిగి వస్తానని ప్రకటించారు. 2009 ఐపీఎల్ దక్షిణాఫ్రికా నిర్వహణకు సంబంధించిన ఫెమా కేసులో అప్పీలేట్ ట్రైబ్యునల్ తనకు అనుకూలంగా తీర్పు ఇవ్వడంతో 16 ఏళ్ల న్యాయపోరాటానికి ముగింపు లభించిందని ఆయన పేర్కొన్నారు. తాను ఎప్పటికీ ఐపీఎల్, భారత క్రికెట్ ప్రయోజనాల కోసమే పనిచేశానని, ఎలాంటి వ్యక్తిగత తప్పూ చేయలేదని స్పష్టం చేశారు. ట్రైబ్యునల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విధించిన చాలా జరిమానాలను రద్దు చేయగా, బీసీసీఐపై ఉన్న కొన్ని అంశాల్లో మాత్రమే పరిమిత జరిమానాను కొనసాగించింది. లలిత్ మోదీపై విధించిన జరిమానాను కూడా ట్రైబ్యునల్ కొట్టివేసింది. ఇప్పటికే ఐపీఎల్ కమిషనర్ పదవి నుంచి తప్పుకున్న తర్వాత నిధుల తిరిగి చెల్లింపు జరిగినందున ఆయనపై బాధ్యత లేదని స్పష్టం చేసింది. ఈ తీర్పు తన నిర్దోషిత్వాన్ని నిరూపించిందని లలిత్ మోదీ వ్యాఖ్యానించారు.

# టాప్-4లో ముగ్గురు భారత బ్యాటర్లు

## సీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో ఇండియా హవా



తాజా ఐసీసీ వన్డే బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో భారత ఆటగాళ్లు మరోసారి సత్తా చాటారు. న్యూజిలాండ్ బ్యాటర్ డారిల్ మిచెల్ 802 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతుండగా, ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌లో 188 పరుగులు చేసిన శుభ్‌మన్ గిల్ 801 పాయింట్లతో కేవలం ఒక్క పాయింట్ తేడాతో రెండో స్థానంలో నిలిచాడు. విరాట్ కోహ్లీ 767 పాయింట్లతో మూడో స్థానాన్ని, రోహిత్ శర్మ 758 పాయింట్లతో నాలుగో స్థానాన్ని నిలబెట్టుకున్నారు. దీంతో టాప్ 4లో ముగ్గురు భారత బ్యాటర్లు చోటు దక్కించుకోవడం విశేషం. బౌలర్ల ర్యాంకింగ్స్‌లో ఆఫ్ఘనిస్థాన్ స్పిన్నర్ రషీద్ ఖాన్ అగ్రస్థానాన్ని నిలబెట్టుకోగా, భారత ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ 10 స్థానాలు ఎగబాకి సంయుక్తంగా 32వ స్థానానికి చేరుకున్నాడు. ఈ తాజా ర్యాంకింగ్స్ భారత బ్యాటింగ్ బలం ప్రపంచ క్రికెట్‌లో ఎంత పటిష్టంగా ఉందో మరోసారి చాటిచెప్పాయి.

# భారత్ ఫేవరెట్ కాదు

- జింబాబ్వే కెప్టెన్ ధీమా
- ఓడించి తీరుతామన్న రజా



భారత్‌తో జరగనున్న మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో టీమిండియా ఏకపక్ష ఫేవరెట్ కాదని జింబాబ్వే కెప్టెన్ సికందర్ రజా స్పష్టం చేశారు. రెండు జట్లకూ సిరీస్ గెలిచే అవకాశాలు సమానంగా ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఇటీవల ఐర్లాండ్‌తో 02, ఇంగ్లండ్‌తో 04 తేడాతో టీ20 సిరీస్‌లు కోల్పోయిన భారత్ ఒత్తిడిలో ఉందని, అదే సమయంలో జింబాబ్వే కూడా స్థిరమైన ప్రదర్శన చేస్తోందని చెప్పారు. ఆస్ట్రేలియా, శ్రీలంక, బంగ్లాదేశ్‌లపై సాధించిన విజయాలు తమ జట్టులో ఆత్మవిశ్వాసాన్ని పెంచాయని పేర్కొన్నారు. భారత్ ప్రస్తుతం మార్పుల దశలో ఉండగా, తమ జట్టులోనూ కొన్ని మార్పులు జరుగుతున్నాయని, అందుకే ఈ సిరీస్ ఆసక్తికరంగా మారుతుందని అన్నారు. జూలై 24 నుంచి ప్రారంభమయ్యే ఈ సిరీస్‌లో ప్రతి మ్యాచ్ హోరాహోరీగా సాగుతుందని, అభిమానులకు మంచి వినోదం అందిస్తుందని సికందర్ రజా విశ్వాసం వ్యక్తం చేశారు.



# ఆలయ ఉత్సవాల్లో విజయ్, త్రిషలతో బ్యానర్


- ఇద్దరిపై కేసు నమోదు చేసిన పోలీసులు

కోలీవుడ్ స్టార్ హీరో, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్, స్టార్ హీరోయిన్ త్రిష పేర్లు గత కొంతకాలంగా సోషల్ మీడియాలో తరచూ చర్చకు వస్తున్నాయి. వీరిద్దరి గురించి పలు రకాల ప్రచారాలు జరుగుతున్నప్పటికీ, వాటిపై అధికారికంగా ఎలాంటి స్పష్టత లేదు. ఈ నేపథ్యంలో తమిళనాడులో జరిగిన ఓ ఆలయ ఉత్సవంలో విజయ్, త్రిష చిత్రాలతో ఏర్పాటు చేసిన బ్యానర్ ఇప్పుడు తీవ్ర వివాదానికి దారితీసింది. తమిళనాడులోని సేలం జిల్లా ఆత్తూర్‌లో జరుగుతున్న మారియమ్మన్ ఆలయ ఆషాఢ ఉత్సవాల సందర్భంగా కొందరు యువకులు ప్రత్యేక బ్యానర్‌ను ఏర్పాటు చేశారు. ఆ బ్యానర్‌లో విజయ్‌ను పది తలల రావణాసురుడి రూపంలో, త్రిషను అమ్మవారి రూపంలో చిత్రీకరించారు. ఈ డిజైన్ స్థానికంగా మాత్రమే కాకుండా సోషల్ మీడియాలో కూడా వేగంగా వైరల్ అయింది. బ్యానర్ బయటకు రావడంతో నెటిజన్లు, స్థానికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. పవిత్రమైన ఆలయ ఉత్సవాల్లో సినీ ప్రముఖుల చిత్రాలను ఈ విధంగా ఉపయోగించడం సరికాదని పలువురు విమర్శించారు. ముఖ్యంగా దేవతా రూపాలతో నటీనటులను పోల్చి చూపడంపై ఆగ్రహం వ్యక్తమైంది. ఈ విషయం పోలీసుల దృష్టికి వెళ్లడంతో అధికారులు వెంటనే స్పందించారు. వివాదాస్పద బ్యానర్‌ను తొలగించడంతో పాటు, దానిని ఏర్పాటు చేసిన ఇద్దరు యువకులపై కేసు నమోదు చేసినట్లు సమాచారం. ప్రస్తుతం ఘటనపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

# నన్ను అపార్థం చేసుకున్నారు

## నాకెలాంటి సర్జరీ జరగలేదన్న బిగ్‌బీ


బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ ఇటీవల చేసిన సోషల్ మీడియా పోస్ట్ దేశవ్యాప్తంగా ఆందోళనకు గురిచేసిన సంగతి తెలిసిందే. శస్త్రచికిత్స, ఐసీయూ, కోలుకునే పక్రియ గురించి ఆయన చేసిన వ్యాఖ్యలతో అమితాబ్‌కు సర్జరీ జరిగిందని అభిమానులు భావించారు. అయితే ఈ ప్రచారాలపై తాజాగా ఆయన స్వయంగా స్పందిస్తూ పూర్తి క్లారిటీ ఇచ్చారు. బిగ్ బీ తన బ్లాగ్‌లో శస్త్రచికిత్స అనంతరం కోలుకోవడం ఎంత కష్టమో వివరిస్తూ ఓ పోస్ట్ చేశారు. దీంతో ఆయన ఇటీవల ఆస్పత్రిలో చికిత్స పొందారని, సర్జరీ చేయించుకున్నారని వార్తలు వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలో తాజాగా ఆ పోస్టు వెనుక అసలు ఉద్దేశాన్ని అమితాబ్ వివరించారు. నాకు ఎలాంటి శస్త్రచికిత్స జరగలేదు. నేను పూర్తిగా ఆరోగ్యంగానే ఉన్నాను. నా పోస్ట్‌ను చాలా మంది తప్పుగా అర్థం చేసుకున్నారు అని ఆయన స్పష్టం చేశారు. శస్త్రచికిత్స తర్వాత ఐసీయూ నుంచి ఇంటికి వచ్చిన వ్యక్తి ఎదుర్కొనే క్లిష్ట పరిస్థితులను కేవలం ఒక ఉదాహరణగా మాత్రమే ప్రస్తావించానని చెప్పారు. ఇటీవల జరిగిన అర్జెంటీనా?స్పెయిన్ ఫిఫా మ్యాచ్‌ను ఉద్దేశించే ఆ వ్యాఖ్యలు చేశానని అమితాబ్ వెల్లడించారు. ఒక ఛాంపియన్ ఓడిపోయిన తర్వాత తిరిగి నిలబడటం ఎంత కష్టమో చెప్పాలనుకున్నాను. ఫిఫా ఫైనల్‌లో స్పెయిన్ చేతిలో అర్జెంటీనా ఓడిన తర్వాత మెస్సి పరిస్థితిని ఊహించుకుని ఆ పోస్ట్ రాశాను. కానీ, అది నా ఆరోగ్యానికి సంబంధించినదిగా అందరూ భావించారు అని వివరించారు. అమితాబ్ ఇచ్చిన ఈ వివరణతో అభిమానులు ఊపిరిపీల్చుకున్నారు.





# ఇంటర్‌లోనే లవ్‌లో పడ్డ రాజమౌళి

స్టార్ డైరెక్టర్‌గా ఉన్నత శిఖరాలకి ఎదిగిన రాజమౌళి కూడా ఒకప్పుడు సాధారణ విద్యార్థే. అయితే ఆయన గతంలో చెప్పిన తన తొలి ప్రేమ జ్ఞాపకాలు మరోసారి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఒక పాత ఇంటర్వ్యూలో రాజమౌళి తన ఇంటర్ రోజుల గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న సమయంలో తన క్లాస్‌లో ఉన్న ఓ అమ్మాయిని ఎంతో ఇష్టపడినట్లు ఆయన వెల్లడించారు. అయితే ఆమెపై ఉన్న అభిమానాన్ని లేదా ప్రేమను నేరుగా చెప్పే ధైర్యం మాత్రం తనకు ఎప్పుడూ రాలేదని చెప్పారు.తనకు ఆ అమ్మాయి అంటే ఇష్టమని క్లాస్‌లోని దాదాపు అందరికీ తెలుసని, స్నేహితులు కూడా ఆ విషయంపై తనను ఆటపట్టించేవారని గుర్తుచేసుకున్నారు. అయినప్పటికీ ఏడాది మొత్తం గడిచిపోయే వరకు ఆమెతో మాట్లాడే అవకాశం రాలేదని తెలిపారు.చివరికి విద్యా సంవత్సరం ముగిసే సమయానికి ఒక్కసారి ధైర్యం చేసి ఆమెతో మాట్లాడానని చెప్పారు. తన ముందు కూర్చున్న ఆ అమ్మాయిని పేరు పెట్టి పిలుస్తూ 'ట్యూషన్ ఫీజు కట్టావా?' అని మాత్రమే అడిగానని తెలిపారు. ఆమె ఒక్కసారిగా వెనక్కి తిరిగి తన వైపు చూసిన ఆ క్షణం ఇప్పటికీ తన మదిలో నిలిచిపోయిందని, ఆ ఒక్క చూపు కోసం చాలా రోజులుగా ఎదురుచూశానని రాజమౌళి భావోద్వేగంగా చెప్పుకొచ్చారు.ఆ సంఘటన జరిగినప్పుడు రాజమౌళి ఏలూరులో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నారని తెలుస్తోంది. అనంతరం కొంతకాలం చదువుకు విరామం ఇచ్చిన ఆయన, తర్వాత ఇంటర్ రెండో సంవత్సరం పూర్తి చేశారు. ఆ తర్వాత సినీ రంగంలో అడుగుపెట్టి రచయితగా, దర్శకుడిగా తన ప్రయాణాన్ని ప్రారంభించారు. సినీ పరిశ్రమలో స్థిరపడిన తర్వాత తమ కుటుంబానికి సన్నిహితంగా ఉన్న కుటుంబానికి చెందిన ఫ్యాషన్ డిజైనర్ రమను ప్రేమ వివాహం చేసుకున్నారు. అప్పటి నుంచి రమ ఆయన వ్యక్తిగత జీవితంలోనే కాకుండా వృత్తిపరమైన ప్రయాణంలోనూ ఎంతో సపోర్ట్‌గా నిలుస్తున్నారు.



# రంభ ఊర్వశి మేనక నుంచి సాంగ్ విడుదల

అల్లరి నరేశ్ ప్రధానపాత్రలో తెరకెక్కుతోన్న చిత్రం 'రంభ ఊర్వశీ మేనక'. చంద్రమోహన్ చింతడ దర్శకత్వంలో రానున్న ఈ సినిమాలో సురభి కథానాయికగా కనిపించనున్నారు. సెప్టెంబర్ 4న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఈ సినిమాలోని 'నా కంటి మీద కునుకే'అంటూ సాగే పాటను విడుదల చేశారు. భాస్కరభట్ల రవికుమార్ లిరిక్స్ అందించిన ఈ పాటను ధనుంజయ్ ఆలపించారు.



# స్పిరిట్ 40శాతం షూటింగ్ పూర్తి

## కీలక అప్‌డేట్ ఇచ్చిన సందీప్ వంగా




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న అత్యంత ప్రతిష్ఠాత్మక చిత్రం స్పిరిట్ పై అభిమానుల్లో రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. సినిమా ప్రకటించిన నాటి నుంచి ప్రతి అప్డేట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, తాజాగా దర్శకుడు సందీప్ రెడ్డి వంగా షూటింగ్ పురోగతిపై కీలక సమాచారం వెల్లడించారు. అమెరికాలోని నార్త్ కరోలినాలో జరిగిన తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న సందీప్ రెడ్డి వంగా, అభిమానులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న 'స్పిరిట్' అప్డేట్‌ను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ కూడా పాల్గొన్నారు. వేదికపై మాట్లాడిన సందీప్ రెడ్డి వంగా, 'స్పిరిట్' చిత్రీకరణ ఇప్పటికే 40 శాతం పూర్తయిందని వెల్లడించారు. అంతేకాదు, ఈ సినిమా ప్రతి ప్రేక్షకుడికి నచ్చేలా రూపొందిస్తున్నామని, ప్రభాస్ అభిమానుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సందీప్ చేసిన ఈ ప్రకటనతో ప్రభాస్ అభిమానులు సోషల్ మీడియాలో సంబరాలు చేసుకుంటున్నారు. సినిమా షూటింగ్ వేగంగా సాగుతుండటంతో విడుదలపై కూడా త్వరలో మరిన్ని అధికారిక ప్రకటనలు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ఈ చిత్రంలో ప్రభాస్ ఓ పవర్‌ఫుల్ ఐపీఎస్ అధికారిగా కనిపించనున్నట్లు సమాచారం. అకాడమీ టాపర్‌గా ఎదిగిన ఓ పోలీస్ అధికారి జీవితంలో జరిగే అనూహ్య పరిణామాలు, అతనిపై వచ్చిన ఆరోపణలు, వాటి వెనుక ఉన్న అసలు నిజం కథలో కీలకంగా ఉండనున్నట్లు తెలుస్తోంది. ప్రభాస్ సరసన బాలీవుడ్ నటి తృప్తి డిమ్రి హీరోయిన్‌గా నటిస్తుండగా, ప్రకాష్ రాజ్, వివేక్ ఒబెరాయ్, కాంచన తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. టీ సిరీస్, భద్రకాళి పిక్చర్స్ సంస్థలు సంయుక్తంగా ఈ భారీ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి.

This newspaper is Owned and Published by KANTIPUDI RAVENDRA from **H. NO. 319, 2ND FLOOR, BHAGATHSINGH NAGAR, PHASE 1, SARDAR PATEL NAGAR, NEAR SRADHA SCHOOL, VENKATESWARA SWAMY TEMPLE KPHB, KUKATPALLY, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500072.** Editor: KANTIPUDI RAVENDRA, Printed by BANDLA SAIBABU from PLOT NO. A-22/1, ROAD NO. 14, INDUSTRIAL PARK, NACHARAM, HYDERABAD, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500076. PRGI REGD No.: TGTEL/26/A4986. Phone: 9392666319. Email ID: prabhathakiranam@gmail.com.
Corporate Office: HIG 79, VNR RESIDANCY ,VENKATARAMANA COLONY, KUKATPALLY ,HYDERABAD, 500085